


# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 23-06-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 236 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల



**అమరావతి** : ఏపీ ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. విజయవాడలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. మే 6 నుంచి 25 వరకు పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మందికి పైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. ఫలితాల వివరాలను మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.



**కృష్ణా ఫస్ట్.. కడప లాస్ట్..**

“ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. మొదటి సంవత్సరంలో 2,41,599 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్‌లో 54 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో 2,58,449 మంది ఉత్తీర్ణత కాగా.. 61 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**ఆగస్ట్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు**

ప్రథమ సంవత్సరంలో బాలురు 49 శాతం, బాలికలు 60 శాతం ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో బాలురు 56 శాతం, బాలికలు 68 శాతం మంది పాస్ అయ్యారు. అత్యధికంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 75 శాతం ఉత్తీర్ణత నమోదవగా.. అత్యల్పంగా

తరువాయి 2లో..

### సీఎం జగన్ అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్

## ప్రమోషన్ బోర్డ్ సమావేశం



తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ బుధవారం సమావేశమైంది.

ఈ భేటీకి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పరిశ్రమలు, వాణిజ్యం, మౌలికసదు పాయాలు, పెట్టుబడులు, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పర్యాటకశాఖ మంత్రి ఆర్ కే రోజా, సీఎస్ సమీర్ శర్మ, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ,

విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, ఐటీ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ప్లానింగ్ శాఖ కార్యదర్శి విజయ్ కుమార్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ జి సృజన, ఏపీఐఐసీ ఎండీ జె సుబ్రమణ్యం, ఏపీ టూరిజం ఎండీ అండ్ సీఈఓ కన్నబాబు, ఏపీటీఎస్ ఎండీ నంద కిషోర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### చీపురు పట్టి గుడిని శుభ్రం చేసిన

## ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి



రాయ్‌రంగ్‌పుర్: ఎన్డీయే తరఫున రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికయ్యారు ఒడిశాకు చెందిన ద్రౌపది ముర్మూ. ఆమె గెలుపు నల్లేరుపై నడకే. ఆ స్థాయి వ్యక్తి గుడిలో తన నిరాడం బరతను చాటుకున్నారు. తన ఎంపికను పురస్కరించుకొని బుధవారం శివాలయానికి వెళ్లిన ఆమె.. స్వయంగా చీపురు పట్టి, ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఇప్పటికే అనేక పదవులు చేపట్టిన ఆమె.. ఆ హోదాల్నీ పక్కన పెట్టి, ఈ తరహాలో తన భక్తిభావాన్ని చాటుకోవడం విశేషం.

ద్రౌపది ముర్మూ ఈ రోజు తన స్వరాష్ట్రం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాకు చెందిన రాయ్‌రంగ్‌పుర్‌లోని శివాలయానికి వెళ్లారు. గుడిలో నేరుగా దేవుడి దర్శనానికి వెళ్లకుండా.. ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఆ తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ముర్మూకు జడ్ ప్లస్ భద్రత..**

రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికైన ముర్మూకు కేంద్రం ఈ రోజు జడ్ ప్లస్ భద్రత కల్పించింది. దాంతో

తరువాయి 2లో..

## ప్రపంచానికే అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్

- కేరళ గవర్నర్ తో మర్యాదపూర్వక భేటీ
- బాత్రూంతో పోల్చిన పచ్చ నేతలు ఇప్పుడు పశ్చాత్తాపపడతారు
- నోటీసులకు బదులు లేదంటే తప్పు ఒప్పుకున్నట్టే
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశంలో బియ్యం ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని భారత వ్యవసాయ, శుద్ధి చేసిన ఆహారోత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి మండలి (అపెడా) తాజా నివేదిక పేర్కొందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు స్పందించారు. ఈ నివేదిక ప్రకారం 2021-22 లో ఏపీ నుంచి విదేశాలకు 68.57 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచానికే అన్నపూర్ణ కావడం మనందరి అదృష్టమని అన్నారు. రెండవ సారి రాజ్యసభకు ఎన్నికైన తాను మెట్టమెదటి రోజున కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ను తిరువనంతపురం రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగిందని ఈ మేరకు అనేక విషయాలపై జరిగిన చర్చ ఎంతగానో సంతృప్తినిచ్చిందని జగనన్న కాలనీల్లో నిర్మితమవుతున్న పేదల ఇళ్లు ఆకర్షణ యంగా ఉన్నాయని, వారి ఆత్మాభిమానానికి ప్రతీకలుగా కనిపిస్తున్నాయని అన్నారు. పేదల ఇళ్లను గతంలో తెదేపా నేతలు బాత్ రూంలతో పోల్చారని,

తరువాయి 2లో..

### కమెడియన్ లైంగిక వేధింపులు..

## 50 ఏళ్ల తర్వాత తీర్పు..



ఎంతటి ప్రముఖులైన చేసిన నేరానికి శిక్ష అనుభవించక తప్పదని మరో సంఘటన నిరూపించింది. ఓ ప్రముఖ కమెడియన్ 1975లో చేసిన నేరం సుమారు 50 ఏళ్ల తర్వాత రుజువైంది. 5 దశాబ్దాల క్రితం అమెరికన్ కమెడియన్ బిల్ కాస్బీ ప్లేబాయ్ మాన్షన్‌లో ఓ మైనర్ బాలికను లైంగికంగా వేధించాడు. కొన్ని ఏళ్ల తర్వాత ఆమె బిల్‌పై కేసు పెట్టింది. తర్వాత విచారించిన

తరువాయి 2లో..




## మాతృమరణాలు పూర్తిగా నివారించాలి

### - జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కాన్పు సమయంలో పలు కారణాల వల్ల తల్లులు మరణించడం సంభవిస్తోందని దీనిని పూర్తిగా నివారించాలని జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరు అధక్షతన మాతృమరణాల పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కలక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ డెలివరీ సమయంలో ఏ చిన్న సమస్యను గుర్తించినా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . వైద్యులు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎమ్ లు, గర్భిణీ స్త్రీలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి ఎటువంటి సమస్య లేకుండా డెలివరీలు అయేందుకు కృషి చేయాలన్నారు. ఇబ్బందికర పరిస్థితులలో ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని క్షేత్రస్థాయి సిబ్బందికి అనుసందానము చేసి ప్రసవము అయినంత వరకు సేవలందించవలసినదిగా ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎమ్ లు తరచూ ఇబ్బందికర పరిస్థితులలో ఉన్న గర్భిణి స్త్రీలను సందర్శించాలని ఆదేశంచారు. ముఖ్యంగా గర్భిణీ సమయంలో ఫిట్స్ వచ్చిన కేసులను అశ్రద్ధ చేయరాదన్నారు. గర్భిణీ సమయంలో రక్తపోటు, విరోచనములు, వాంతులు అయిన స్త్రీలను నిర్లక్ష్యం చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యముగా 32

తరువాయి 2లో..

# లింగ నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నట్లు సమాచారం అందించే వారికి నగదు బహుమతి

## - జిల్లా కలెక్టర్ సూర్య కుమారి



విజయనగరం (విజయభాను న్యూస్) : జిల్లాలో ఎక్కడైనా స్కానింగ్ కేంద్రాల్లో గానీ, లాబ్ లలో గానీ లింగ నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నట్లు ఆధారాల తో సమాచారం అందించే వారికి 5 వేల రూపాయలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జిల్లాలో జన్మిస్తున్న ఆడపిల్లల సంఖ్య మగ పిల్లల సంఖ్య కన్నా తగ్గడం జరుగుతోందని, ఆడపిల్లలగా గుర్తించిన వెంటనే గర్భ స్రావాలు జరుగుతున్న ట్లు అనుమానంగా ఉందని తెలిపారు. అందువలన లింగ నిర్ధారణ పరీక్షల పై గట్టి నిఘా ను ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించడం జరిగిందని తెలిపారు.

# మద్దిలపాలెంలో గీతం ఉచిత వైద్యశిభిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : స్థానిక మద్దిలపాలెంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) గీతం వైద్య కళాశాల ఆధ్వర్యలో బుధవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. గీతం వైద్య కళాశాల ఆస్పత్రి ఇఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్.శ్రీప్రియ, నేత్ర నిపుణులు డాక్టర్ వై.వీరేంద్రగౌడ్, కీళ్ళ నిపుణులు డాక్టర్ అనిల్‌వింద, పిడియాట్రిక్స్ డాక్టర్ టి.ఉమాప్రియ, జనరల్ మెడిసిన్ డాక్టర్ ఎ.కిరణ్, గైనిక్ డాక్టర్ సనానిధి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు కంటి, చెవి, ముక్కు, సుగర్ టెస్టలు, కీళ్ళ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. దాదాపు 380 మంది స్థానికులకు ఈ ఉచిత వైద్య శిభింరలో పాల్గొన్నట్లు కేంప్ కోఆర్డినేటర్ కె.ముత్యాలనాయుడు, పి.రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకలు గాలి అప్పలరెడ్డి, జి.పురుషోత్తం, బూస రాంబాబు, చెల్లా నూకరాజు, బూస పోతనరెడ్డి తదితరులు వైద్య శిభిరానికి సహయ సహకారాలు అందజేశారు.

# 27 వరకు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి జిల్లా పర్యటన



శ్రీకాకుళం : రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు నేటి నుండి ఈ నెల 27వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన జారీచేసారు. జూన్ 23వ తేది ఉదయం 10.00గం.ల నుండి మధ్యాహ్నం 01.00గం. వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, శాఖాధిపతులతో కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించనున్నారు. సాయంత్రం 04.00గం.ల నుండి 06.00గం.ల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. 24వ తేది ఉదయం 10.00గం.ల నుండి మధ్యాహ్నం 01.00గం. వరకు పలాసలో తితిలీ తుఫానులో నష్టపోయిన జీడి, కొబ్బరి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణీ చేయనున్నారు. సాయంత్రం 05.00గం.ల నుండి రాత్రి 07.00గం.ల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై పార్టీ ప్రతినిధులతో సమీక్షించనున్నారు. 25వ తేది ఉదయం 10.00గం.ల నుండి మధ్యాహ్నం 01.00గం. వరకు వంశధార నిర్వాసితులకు జిల్లా కలెక్టరుతో కలిసి హిరమండలంలో నష్టపరిహారాన్ని పంపిణీ చేస్తారు. సాయంత్రం 05.00గం.ల నుండి రాత్రి 07.00గం.ల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై పార్టీ ప్రతినిధులతో సమీక్షిస్తారు. జూన్ 26వ తేది ఉదయం 09.00గం.ల నుండి మధ్యాహ్నం 02.00గం.ల వరకు పార్టీ ప్రతినిధుల సమావేశానికి, సాయంత్రం 05.00గం.ల నుండి రాత్రి 07.00గం.ల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై పార్టీ ప్రతినిధులతో సమీక్షించనున్నారు. 27వ తేది ఉదయం 09.00గం.ల నుండి సాయంత్రం 05.00గం.ల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొంటారని ఆ ప్రకటనలో వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

ఉమ్మడి కడప జిల్లాలో 55శాతం మంది పాసయ్యారు. ఈనెల 25 నుంచి జులై 5 వరకు రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. ఆగస్ట్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి'' అని బొత్స వివరించారు.

# ప్రపంచానికే అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్

వారికి దగ్గర్లోనున్న జగనన్న కాలనీలు సందర్శించి అక్కడ నిర్మితమవుతున్న ఇళ్లను చూస్తే వారు అన్న మాటలకు తప్పక సిగ్గుపడతారని చెప్పారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినందుకు అయ్యన్నపాత్రుడుకి ముందే నోటీసు ఇచ్చారని దానికి జవాబు లేదంటే తప్పును ఒప్పుకున్నట్టేనని అన్నారు. 'అడుసు తొక్కనేల కాలు కడగనేల' అన్నట్టు దర్జాగా ఆక్రమించి ఇల్లు కట్టినప్పుడు ఇవన్నీ గుర్తురాలేదా గంజా అంటూ మండిపడ్డారు. అర్ధరాత్రి కూల్చడమేంటని ఎల్లో కులమీడియా, పచ్చ పార్టీ తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఆర్తనాదాలు చేస్తున్నాయని విజయ సాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చీపురు పట్టి గుడిని శుభ్రం చేసిన ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి

సీఆర్‌పీఎఫ్ కమాండోలు ఆమెకు రక్షణ కవచంలా ఉంటారని సంబంధిత అధికారులు వెల్లడించారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ కవర్.. వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం అందించే రెండో అత్యున్నత స్థాయి రక్షణ కవచం.

**మాకెంతో గర్వకారణం: నవీన్ పట్నాయక్**

దేశ అత్యున్నత పదవికి ఒడిశా నుంచి అభ్యర్థిగా ఎంపికైన ద్రౌపది ముర్మూకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ అభినందనలు తెలియజేశారు. 'ప్రధానమంత్రి ఈ విషయంపై చర్చించినప్పుడు చాలా సంతోషించాను. ఇది ఒడిశా ప్రజలకు ఎంతో గర్వకారణం' అంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

మంగళవారం రాత్రి భాజపా ప్రధాన కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఆమె అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకున్నారు. సుమారు 20 పేర్లను వడపోసిన అనంతరం దేశంలోని తూర్పు రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అందులోనూ ఇప్పటివరకూ రాష్ట్రపతి పదవి చేపట్టని ఎస్టీలకు ఎన్డీయే ద్వారా ఆ గౌరవం కల్పించాలన్న ఉద్దేశంతో ఆమెను ఎంపిక చేసినట్లు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. ఇప్పటివరకు రాష్ట్రపతి పదవిని అగ్రవర్ణాలు, ముస్లిం మైనార్టీలు, దళిత సామాజిక వర్గానికి చెందినవారు చేపట్టినా ఎస్టీలు మాత్రం రాష్ట్రపతి భవన్ మెట్లు ఎక్కలేదు. దేశ అత్యున్నత పదవిని అప్పగించిన గౌరవాన్ని భాజపా ఖాతాలో వేసుకోవడానికే ద్రౌపది ముర్మూని ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ఏడాది చివరిలో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఉండటం, వచ్చే ఏడాది జరిగే రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, తెలంగాణ, కర్ణాటక, త్రిపుర ఎన్నికల్లో గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న నేపథ్యంలోనే ఆ సామాజిక వర్గానికి బలమైన సంకేతం ఇవ్వడానికి ఈమెను తీసుకొచ్చారన్న భావన వినిపిస్తోంది. ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీయేకి 58% ఓట్లు ఉన్నందువల్ల ముర్మూ గెలుపు నల్లేరుపై నడకేనని అధికార పక్షం భావిస్తోంది.

# మాతృమరణాలు పూర్తిగా నివారించాలి

## - జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లికార్జున

వారముల నిండిన గర్భిణీ స్త్రీలను తప్పనిసరిగా ఆసుపత్రిలో చేర్పించే బాధ్యత తీసుకోవాలని ఎ.ఎన్.ఎమ్ లకు సూచించారు. రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి మెరుగైన వైద్యం అందించేందుకు నిపుణులు ఉన్న పెద్ద ఆసుపత్రులకు తరలించాలన్నారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.విజయలక్ష్మి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.మధుసూదన ప్రసాద్, డి.సి.హెచ్.ఎస్ డా.రమేష్ కిషోర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు , క్షేత్రస్థాయి సిబ్బంది , కెజిహెచ్ గైనకాలజీ ప్రొఫెసర్లు, పాల్గొన్నారు .

## కమెడియన్ లైంగిక వేధింపులు..

# 50 ఏళ్ల తర్వాత తీర్పు..

కాలిఫోర్నియాలోని జ్యూరీ తాజాగా మంగళవారం (జూన్ 21, 2022) తీర్పునిచ్చింది. హాస్య నటుడు బిల్ కాస్బీ నేరం చేసినట్లు నిర్ధారించింది. అంతేకాకుండా బాధితురాలు జూడీ హుత్‌కు 5 లక్షల డాలర్లు నష్టపరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది. 1975లో 36 ఏళ్ల వయసున్న బిల్ కాస్బీ 16 సంవత్సరాల జూడీ హుత్‌ను లైంగికంగా వేధించాడు. ఓ సినిమా సెట్‌లో జరిగిన ఈ ఘటనలో జూడీతోపాటు ఆమె స్నేహితురాలు డొన్నా శామ్యూల్ సన్ (17) కూడా బాధితురాలైంది ప్రస్తుతం 84 ఏళ్ల వయసున్న బిల్ కాస్బీపై పలువురు మహిళలు లైంగిక ఆరోపణలతో కేసులు వేశారు. ఈ క్రమంలోనే బిల్‌కు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. కాగా 'అమెరికాస్ డాడ్'గా పిలవబడే బిల్ కాస్బీ 2018లో కూడా ఒక క్రిమినల్ కేసులో జైలుపాలయ్యాడు. తర్వాత పలు కారణాల వల్ల నేరం రద్దు కావడంతో గతేడాది విడుదల అయ్యాడు.

# పేదల ఆరోగ్యానికి భరోసా కావాలి

## - రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆపదలో ఆత్మ బంధువుగా వ్యవహరించే ఆరోగ్యశ్రీ పథకంలో నగదు బదిలీ ప్రవేశపె ట్టాలన్నా ప్రభుత్వ తలంపు ఆస్పత్రుల్లో రోగుల తక్షణ చికిత్సలకు అంతరాయం కలగవచ్చు అని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు అన్నారు.ఆటో డెబిట్ పద్ధతి వలన లబ్ధిదారుల వడపోతలకు,లబ్ధిలో జాప్యనికి దారితీస్తోంది.ఆరోగశ్రీలో అదే జరిగితే పేషెంట్ల ట్రీట్మెంట్ కు భరోసా ప్రశ్నర్ధకం అయ్యే ప్రమాదం ఏర్పడుతుంది.కార్పొరేట్, ప్రైవేట్ వైద్యంనకు భయపడుతున్న క్రమములో పేదలకు ఆ అస్పత్రుల్లో చికిత్సల లక్ష్యంతో ఉమ్మడి రాష్ట్రంలో 2007వ సంవత్సరంలో మహనుబావుడు డాక్టర్ వై యస్ ఆర్ రాజశేఖర్ రెడ్డి ఎంతో దూరదృష్టితో ప్రారంభించారు. ఇప్పటికే పలు అస్పత్రులు ఆరోగ్యశ్రీ నుండి తప్పుకుంటున్నాయి.ముందు డబ్బు కడితేనే ట్రీట్మెంటు చేస్తున్నారు.ఒక వేళ చేర్చుకున్న ఆస్పత్రులలో ఆరోగ్యశ్రీ వార్డులు ఎక్కడో మూలన పడేస్తున్నారు. ఆరోగ్యశ్రీ రోగులు,సాధారణ రోగులకు మధ్య వైద్య సదపాయలలో వివక్ష కొనసాగుతుంది. ఇప్పుడే ఇలా ఉంటే ఆటో డెబిట్ ఆప్షన్ వస్తే ఎలా ఉంటుంది.రోగుల అత్యవసర చికిత్సలో ఆటో డెబిట్ వలన చాలా ఇబ్బంది కలుగుతుంది.గౌరవ ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యానికి కాస్తంత భరోసా కల్పించి ఆ మహనుభావుని కలల పుత్రిక ఆరోగ్యశ్రీ లో ఆటో డేబిటిపై పునరాలోచించాలి అని వెంకట్రావు అన్నారు.కోవిడ్ సమయంలో ఇన్సూరెన్సు వైద్యం వైఫల్యాలు ప్రపంచానికి కళ్లు తెరిపించాయి. ఆ వెలుగులో ప్రభుత్వం వైద్యాన్ని పటిష్టపరచాలి.కావున ముఖ్య మంత్రి ఈ విషయమై తక్షణమే ద్రుష్టి పెట్టాలి అని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరపున సవినయంగా కోరుకుంటున్నాము అని రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకట్రావు కోరారు.

# గృహ, ఎమ్.ఎస్.ఎమ్.ఇ తదితర రుణాల మంజూరు లో బ్యాంకర్లు సహకరించాలి

## డా. ఎ. మల్లిఖార్జున, జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : వ్యవసాయ, గృహ, ఎమ్.ఎస్.ఎమ్.ఇ జగనన్న తోడు తదితర రుణాల మంజూరులో బ్యాంకర్లు రుణ గ్రహీతలకు అవసరమైన సహయ సహకారాలందించి వారికి రుణాలను సత్వరమే మంజూరు గావించాలని జిల్లా కలక్టరు బ్యాంకర్లకు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్లతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన వారందరికి ఇళ్లు మంజూరు గావించడం జరుగుతోందని, వారికి ఇళ్లు నిర్మాణాలను పూర్తి గావించడంలో రుణాలను మంజూరు లో బ్యాంకర్లు సహకరించాలన్నారు. 73 లే అవుట్ లలో ఒకలక్ష ఇళ్లు జి.వి.ఎం.సి పరిధిలో మంజూరు కాబడ్డాయన్నారు. జగనన్న తోడు వంటి పథకాల క్రింద చిరువ్యాపారులకు ఆర్థిక సహకారాన్ని అందించాలని, ఈ విషయంలో బ్యాంకర్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. అగ్రికల్చర్ మరియు నాబార్డు స్కీంల క్రింద వ్యవసాయ దారులకు, మత్స్యకారులు మరియు పాడి రైతులకు పథకాల మంజూరులో ఎదురయ్యే సమస్యలను బ్యాంకర్లు అధికారులతో చర్చించి వాటిని నివృత్తి చేసుకుని లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలన్నారు. తదుపరి సమావేశంలో కొంత మంది లబ్ధి దారులను సమావేశానికి ఆహ్వానించి వారి సమస్యలు తెలుసుకుని చర్చించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ మరియు సంబంధిత ఉత్పత్తులతో ఎగ్జిబిషన్లు, డ్వాక్రా బజార్లు నిర్వహించాలని ప్రాజెక్టు డైరక్టరు డి.ఆర్.డి.ఎ. కు సూచించారు. తదుపరి కలక్టరు ఎమ్.ఎస్.ఎం.ఇ, ముద్ర లోన్స్, స్టాండ్అప్ ఇండియా తదితర కార్యక్రమాల క్రింద రుణాల మంజూరు పై బ్యాంకర్లతో సమీక్ష చేసారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ కార్యక్రమాలను స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకుని నిర్వహించాలని ప్రాజెక్టు డైరక్టరు డి.ఆర్.డి.ఎ. కు సూచించారు.

తదుపరి కలక్టరు 2022-23 సంవత్సరపు వార్షిక క్రెడిట్ ప్లాన్ రూ. 26,634.59 కోట్లకు ఆమోదించారు. ఈ సమావేశంలో జాయింట్ కలక్టరు కె.ఎస్.విశ్వనాథన్, ఎల్.డి.ఎం, జె.ఎల్.మూర్తి, ఆర్.బి.ఐ, ఎ.జి.ఎమ్ టి.బెహ్రా, జి.వి.ఎం.సి అదనపు కమిషనర్ శ్రీనివాస్, పలువురు జిల్లా అధికారులు, బ్యాంకర్లు ఈ సమావేశానికి హాజరైయ్యారు.

### దేశ చరిత్రలో తొలిసారి ఓ గిరిజన మహిళను అత్యున్నత పదవికి ఎంపిక చేసిన

# ఎన్‌డిఎ ప్రభుత్వానికి అభినందనలు

**ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుంది : కె.వి.రమణ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశ చరిత్రలో తొలిసారి ఓ గిరిజన మహిళను అత్యు న్నత పదవికి ఎంపిక చేసిన ఎన్‌డిఎ ప్రభుత్వానికి అభినందనలు, ద్రౌపది మురుముకి శుభాభినందనలు. సబ్కా శాత్... సబ్కా వికాస్... సబ్కా విశ్వాస్ అని చెప్పడమే కాదు ఆచరణ లో పెట్టి చూపించే సత్తా.. నిజాయితీ... నిరంతర కృషీవలుడు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కే ఈ ఘనత దక్కుతుంది అని బిజెపి కెవిరమణ అన్నారు. ఒక అబ్దుల్ కలామ్‌కి రాష్ట్రపతి అలంకరించి దిన్నా, రాంనాథ్ కోవిద్ ఈ రోజు ఇంత ఉన్నత పదవి లో వున్నారన్న అన్ని వర్గాల గురించి ఆలో చించే శక్తి, గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు ఉన్నత పదవులు వచ్చే అవకాశం.. ఇచ్చే అవకాశం ఒక్క బిజెపి లోనే సాధ్యం అని సీనియర్ బిజెపి నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి కెవిరమణ అన్నారు.

### విద్యార్థి దశ నుండే

# నాయకత్వ లక్షణాలను కలిగి ఉండాలి

**ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ అమిత్ జైన్**



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : : ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, వైజాగ్ ప్రతి సంవత్సరం లాగానే సంప్రదాయాన్ని పాటిస్తూ 2022-23 విద్యా సంవత్సరానికి గాను బ్యాడ్జింగ్ వేడుకలో విద్యార్థులు తమ విధులను నిర్వర్తించే క్రమంలో ఉండాలని. స్కూల్ డైరెక్టర్‌అమిత్ జైన్ అన్నారు. నాయకులను ఎన్నుకునే ప్రధాన ఉద్దేశం కేవలం బ్యాడ్జిలు మరియు బిరుదులను ఇవ్వడం కోసం మాత్రమే కాదనీ వారికి బాధ్యతలను అప్పగించడం మరియు నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అని అన్నారు. విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను కలిగి ఉండటం గర్వపడే విషయమని తెలియజేశారు. విద్యార్థి లీడర్ అనే గుర్తింపు బ్యాడ్జ్ అందిస్తూ, వారి బాధ్యతలను తెలియజేశారు.యువ నాయ కులు దేశానికి అవసరం, అది విద్యార్థి దశనుండే ప్రారంభమవ్వాలని ఉద్ఘాటిం చారు. నాయకులుగా ఎన్నికైన పరిపూర్ణ బోర్డుకు చెందిన విద్యార్థులు సమగ్రతతో, నిబద్ధతతో పూర్తి గౌరవంతో స్కూల్ అన్ని విధాలుగా సేవ చేస్తామని ప్రమాణం చేశారు. ఈ విద్యా సంవత్సరానికి నూతనంగా ఎన్నికైన ప్రాక్టోరియల్ బోర్డును ప్రిన్సిపాల్ శైల భమిడిపాటి అభినందించారు. భావితరాల నాయకులను రూపొందించడంలో పాఠశాల వాతావరణం ఎంతగానో ప్రయోజనకారి అని తెలిపారు. ఓక్రిడ్జ్ స్కూల్ విద్యార్థుల్లో అలాంటి చొరవ ఉందని ఆనందాన్ని వ్యక్త పరిచారు. తమకు నమ్మకం, విశ్వాసం ఉన్నాయని తెలిపారు. ఇంకా వాస్తవికత దృష్టితో మరింతగా నాయకత్వ లక్షణాలను పెంచేం దుకు ఇలాంటి వేడుకలు ఎంతగానో ఉపయోగ పడతాయని అభిప్రాయపడ్డారు. యువ నాయకులుగా ఎన్నికైన విద్యార్థు లంతా నిజాయితీతో బాధ్యతలను నిర్వర్తిం చాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం వీక్షించిన కౌన్సిల్ విద్యార్థుల తల్లిదండ్రులు హర్షాతిరేకాన్ని వ్యక్తం చేస్తూ, సంస్థ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు

# పాలకులు నిర్లక్ష్యంతో ఉత్తరాంధ్ర జిల్లాలు వెనుకబడ్డాయి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : పాలకుల నిర్లక్ష్యంతో ఉత్తరాంధ్ర జిల్లాలు వెనుకబడి ఉన్నాయనీ ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధానకార్యదర్శి ఎ.అజాశర్మ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధించుకుందాము అనె నినాదం తో జూన్ 21నుంచి 24 వరకూ ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాలలో వేదిక ప్రతినిధులు జీపుజాతా నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సిఐటియు కార్యా లయం నుంచి చిట్టివలస జ్యూట్ మిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జ్యూట్ మిల్ సందర్శించారు. ఈ సంద ర్భంగా అభివృద్ది వేదిక ప్రధాన కార్యదర్శి అజాశర్మ మాట్లాడుతూ కేవలం 50 కోట్ల పెట్టుబడితో జ్యూట్ మిల్ తెరచి ఉంటే కార్మికులకు,వారి కుటుంబాలకు ప్రత్యక్షం గాను, పరోక్షంగాను జీవనోపాధి ఉండేదనీ అన్నారు. దాంతో తగరపువలసలో వ్యాపా రాలు బాగా సాగేవనీ చెప్పారు. ఒక విధంగా చెప్పాలంటే పరిశ్రమ మూసివేతకు ప్రభుత్వ విధానాలే కారణమని తెలిపారు. పరిశ్రమ మూసివేయడంతో జనపనార పండించే రైతులు, కూలీలు ఉపాధి కోల్పోయారనీ అన్నారు. అదేవిధంగా స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తే కేంద్రప్రభుత్వం పై ప్రతిఘటన తప్పదనీ హెచ్చరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఉపాధ్యక్షుడు కె.విజయగౌరి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రాష్ట్రంనకే కాకుండా ఉత్తరాంధ్రకు అన్యాయం చేసిందనీ చెప్పారు. రాష్టానికి ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పిన హామీ నేటికీ అమలు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్,జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రతినిధి కుమార మంగళం,డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి యుఎస్ ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ-క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

నర్సీపట్నం : రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్‌ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ జీఎస్ఎస్ఎస్. లీలావతి కోరారు. పెదబొడ్డేపల్లిలో ప్రాంతీయ వ్యవసాయ కార్యా లయంలో మంగళవారం డివిజన్ పరిధి లోని మండల వ్యవసాయాధికారులు, ఆర్‌బీకే సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లా డుతూ.. అనకాపల్లి జిల్లాలో సాధారణ విస్తీర్ణం 85,857 హెక్టార్లు కాగా ఖరీఫ్ సీజన్‌లో 54,500 హెక్టార్లులో వరి, 27,200 హెక్టార్లలో చెరకు, నాలుగు వేల హెక్టార్లలో అపరాలు సాగు చేస్తారన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలు పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు 879 క్వింటాళ్లు, వరి విత్తనాలు 12వేల క్వింటాళ్లకు ఆర్‌బీకేల్లో రైతులు రిజిస్ట్రేషన్ చేశారన్నారు.

# గొన్న కళాశాలలో రూసిల్ డేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణ ఇంటర్వ్యూలు



పరవాడ (విజయభాను న్యూస్) : స్థానిక గొన్న కళాశాల లో రూసిల్ డేకర్స్ ప్రైట్కవేట్ లిమిటిడ్ ఇంట్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ ఇంటర్వ్యూ కి బిటెక్ మరియు ఎమ్ టెక్ విద్యార్థులు పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూ కండక్ట్ చేశారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో 5 మంది ఎంపికైనరు. గొన్న కళాశాల సెక్రెటరీ హెంచంద్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్ లో వచ్చిన అవకాశాలు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నారు. గొన్న కళాశాలలో విద్యార్థులకు 100శాతం ప్లేస్ మెంట్స్ వచ్చే విధంగా యాజమాన్యం కృషి చేస్తు న్నారని తెలియజేశారు.

# పర్యావరణ రాయభారులుగా ఆచార్యులు నిలవాలి

**-పర్యావరణ పరిరక్షణ జరపడం భవిష్యత్ తరాలకు మేలు చేయడమే**

**-ముగిసిన ఆచార్యుల శిక్షణ తరగతులు**




ఏయూ (విజయభాను న్యూస్) : పర్యావరణ రాయ భారులుగా ఆచా ర్యులు నిలవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్ అన్నారు. బుధ వారం ఉదయం ఏయూ హెచ్‌ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహించిన పర్యావరణ శాస్త్రంపై ఆచా ర్యుల శిక్షణ తరగతుల ముగింపు సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్ మాట్లాడుతూ పర్యా వరణ పరిరక్షణ చేయడం, భవిష్యత్ తరాలకు బధ్రంగా అందించడం ఎంతో అవసరమన్నారు. అదే సమాజానికి అందించే నిజమైన సంపదగా నిలుస్తుందన్నారు. విద్యా ర్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించే దిశగా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. భూగర్భజలాలు శాతం తగ్గిపోవడం, పర్యావరణ క్షీణత సంభవించడం వంటివి పెను సమస్యలగా మారుతున్నాయన్నారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ బాధ్య తను తెలియజేయాలని సూచించారు.

# కమనీయం అప్పన్న కళ్యాణం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధా నంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్ర పుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

### ఇంటర్ ఫలితాల్లో కేజీబివి లో 90.3 శాతం ఉత్తర్ణత

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక కృష్ణా కోలని లో ఉన్న కే జీ బి వి లో ఇంటర్ ఫలితాల్లో 90.3 శాతం ఉత్తర్ణత సాధించారని ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. ముప్పయి ఒక్కరు పరీక్షలో హాజరు కాగా ఇరవై ఎనిమిది మంది పాస్ అయ్యారని తెలిపారు. బై పి సీ గ్రూప్ విద్యార్థులు వి హెచ్ సంతోషి దేవి, 929/ 1000 వై శ్రావణి కి 903/1000 మార్క్స్ వచ్చా యన్నారు.

### ఈనెల 30 నుంచి జూలై 10 వరకు శ్రీ సుభద్రా జగన్నాథస్వామి కళ్యాణ రథోత్సవాలు

భీమునిపట్నం : స్థానిక శ్రీ సుభద్రా జగన్నాధ స్వామి కళ్యాణ రథోత్సవాలు ఈనెల 30 నుంచి జూలై 10 వరకు జరుగనున్నట్లు వంశపారంపర్య అర్చకులు రొంపిచెర్ల సింగరాచార్యులు,రొంపిచెర్ల లక్ష్మీ నర సింహ ప్రసాద్, రొంపిచెర్ల కృష్ణమాచార్యులు తెలిపారు. ఈనెల 30 న ఉదయం నేత్రోత్సవం,జూలై 1 న తొలి రధాయాత్ర,2 నశ్రీ మత్స్యావతారం,3న శ్రీ కూర్మావతారం,4న శ్రీ వరహావ తారం,5న శ్రీ నరసింహావతారం,6న శ్రీ వామనావతారం,7న శ్రీ పరశురామావతారం,8న శ్రీ రామావతారం,9న శ్రీ కృష్ణావ తారం, 10 న తొలి ఏకాదశి శ్రీ లక్ష్మీజగన్నాయక్ సంచారం జరుగుతుందనీ అన్నారు.

# నవరత్నాలకు తూట్లు

**టీడీపీ పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ కొణతాల వెంకటరావు**



అనకాపల్లి (విజయభాను న్యూస్): దశలవారీగా మద్యనిషేధం అమలు చేస్తామని గొప్పలకు పోయిన రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు మద్యం రాబడిని హామీగా పెట్టి వేల కోట్లు అప్పులు చేయడం జగన్ రెడ్డి కే దక్కిందని ఓడ ఎక్కేవరకు ఓడ మల్లన్న ఒడ్డుకు చేరిన తర్వాత బోర్డు మల్లన్న చందంగా వైసీపీ ప్రభుత్వం తీరు ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. మూడేళ్ల ముందు ఎన్నికలలో అక్కా చెల్లెళ్ల ఓట్లు గంపగుత్తగా పొంద డానికి అమలు కాని ఆచరణ సాధ్యంకాని అనేకమైన వాగ్దానాలు ప్రజలకు ఇచ్చి ఎన్నికలలో గెలిచిన తర్వాత అక్కాచెల్లెళ్ల పుస్తుల తో చెలగాటం ఆడుతూ వారిని ముంచే తుస్తున్నారని వెంకటరావు ఆవేదన చెందారు. ఆర్థిక భారంతో అతలాకు తలమౌతున్న వైసీపీ ప్రభుత్వం అప్పులు వడ్డీలు ఎప్పుడు తీరుతాయో తెలియలేని పరిస్థితి ఉందని కాగ్ రిపోర్టు ద్వారా తేటతెల్లమవుతుందని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మద్యం ఆదాయాన్ని ఎర గా చూపి 8300 కోట్లు రుణాలు సమీకరించడం ముమ్మాటికీ ప్రజ లను ముంచడానికేనని తాత్కా లికంగా ప్రభుత్వం పబ్బం గడుపు కుంటున్న శాశ్వతంగా రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా అప్పులు పుట్టని ఆంధ్రప్రదేశ్ గా జగన్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఆ ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని వెంకటరావు అన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్కు మళ్ళించి ఆ ఆదా యాన్ని ఎస్క్రో చేసి రుణాలు తీసుకురావడానికి రాజ్యాంగ విరుద్ధ మని అవసరం కోర్టు పరిధిలో ఉండ గానే ఈ అప్పు తేవడంపై ఆర్థిక నిపుణులు విస్మయం చెందు తున్నారని వెంకటరావు అన్నారు. కేంద్రం నిర్దేశించిన రుణ పరిమితి తో సంబంధం లేకుండా బయట నుంచి సృష్టించిన కార్పొరేషన్ల పేరుతో అప్పులు తీసుకుని రావడం పైన అనేకమైన అభ్యంతరాలు ఉన్నా యని కాగ్ నివేదికలు స్పష్టం చేస్తున్న ఆర్థిక నేరస్తుడికి నేరాలు చేయడం అలవాటు కాబట్టి వాటిని లెక్క చేయడం లేదని వెంకటరావు పేర్కొ న్నారు. భవిష్యత్ అప్పులు పుట్టక మరో వెనిజులా, శ్రీలంక, లాగా వచ్చే ప్రమాదం ఉందని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు.

# పర్యావరణ పరిరక్షణకు సెయింట్ ఆన్స్ కళాశాలకు ప్రశంసాపత్రాలు



గాజువాక (విజయభాను న్యూస్): పచ్చదనాన్ని పెంపొందించి, పరిశుభ్ర వాతావరణాన్ని కలిగించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలకు- మహాత్మా గాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ అనే జాతీయ ప్రభుత్వ రంగ సంస్థ ఈ సంవత్సరానికి గాను పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని ఇచ్చి సత్కరించింది.ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారికి, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వై. అనసూయదేవి, వి. అంజలీదేవి లకు కూడా విడివిడిగా ప్రశంసాపత్రాలను అందించి అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ- తమ కళాశాల పచ్చదనానికి పెద్ద పీట వేస్తోందని, కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడుతోందని అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలను టైంటేబుల్ లో పెట్టి, ప్రతి విద్యార్థి మరియు ప్రతి లెక్చరర్ అందులో పాల్గొనేలా చూస్తు న్నామని అన్నారు. స్వచ్ఛభారత్ వర్క్ షాప్స్, సెమినార్లు వివిధ రకాల పోటీలు నిర్వహించడం ద్వారా విద్యా ర్థులలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన ఏర్పడు తోందని అన్నారు.ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను పొందిన జాతీయ సేవా పథకం అధికారు లను ప్రిన్సిపాల్ అభినందించారు.

కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్లు ఈ ప్రశంసా పత్రాలను పొందినందుకు ఆంధ్ర విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరనాథ్ హర్షం వ్యక్తం చేశారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.



43 వార్డు కార్పొరేటర్ ఉష శ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ముఖ్య అతిథి గా పాల్గొని ఆయన చేతుల మీదుగా పలువురికి ఇళ్ల పట్టాల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్,రత్నాకర్, ఏ పీ డీ ఈ పద్మావతి, రంజాన్ వల్లి, బాధ శ్రీనివాస్,ఖాదర్, బంగారమ్మ, రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23న తిరుపతి జిల్లాలో సీఎం జగన్ పర్యటన

- శ్రీ వకుళమాత ఆలయ ప్రారంభోత్సవానికి హాజరు - పలు పరిశ్రమల నిర్మాణానికి భూమిపూజ

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారు. తిరుపతి రూరల్ మండలం పేరూరులో శ్రీ వకుళమాత ఆలయ ప్రారంభోత్సవం, పూజల్లో పాల్గొంటారు. పలు పరిశ్రమ యూనిట్‌ల నిర్మాణ పనుల భూమిపూజలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి జగన్ పర్యటన వివరాలు..

సీఎం జగన్ ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి 11 గంటలకు తిరుపతి రూరల్ మండలం పేరూరు చేరుకుంటారు. 11.15 నుంచి 11.45 గంటల వరకు శ్రీ వకుళమాత ఆలయ ప్రారంభోత్సవం, పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.05 గంటలకు శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు చేరుకుని హిల్‌టాప్ సెజ్ ఫుట్‌వేర్ ఇండియా లిమిటెడ్ (అపాచీ) పాదరక్షల తయారీ యూనిట్ నిర్మాణ పనుల భూమిపూజలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఏర్పేడు మండలం వికృతమాలలో ఈఎంసీ-1 పరిధిలోని టీసీఎల్ పరిశ్రమ వద్దకు చేరుకుని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.40 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుంచి బయలుదేరి 3.50 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## ఇంటర్మీడియట్ - 2022 ఫలితాలలో శ్రీ విశ్వ విద్యార్థుల విజయభేరి




**విశాఖపట్నం (విజయభాను న్యూస్) :** విడుదలయిన ఇంటర్ 2022 ఫలితాలలో శ్రీ విశ్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు విజయఢంకా మ్రోగించారు. ఉత్తరాంధ్రలోనే జూనియర్ ఎం.పి.సిలో 470 మార్కులకు 465 మార్కులు సాధించిన విధ్యార్థులు కె. గణేష్ రెడ్డి (H.T నెం. 2202110589) కె. అభిరామ్ (H.T నెం. 22021132615) 464/470, బి. రెష్మిశ్రీ (H.T - 2202121527) 464/470, కె.వి.జి. యస్ వివేక్ 464 / 470, యస్. చరిష్మా 463/470, వి. దేవహర్షిణి 463/470 అలాగే జూనియర్ బై.పి.సిలో ఉత్తరాంధ్ర ఫస్ట్‌మార్క్ 440 మార్కులకు 434 మార్కులు సాధించిన విద్యార్థులు ఎమ్. దివ్యతేజ, వై. సృతి, పి. నవ్యశ్రీ, ఆర్. జోత్స్న 432 / 440, పి. మహాలక్ష్మి 431 / 440 శ్రీ విశ్వ విద్యార్థులలో జూనియర్ ఎం.పి.ని నందు 460 కి పైగా మార్కులు సాధించిన వారు 83. 450 పైగా మార్కులు సాధించిన వారు 189, అదే విధంగా జూనియర్ బై.పి.సి నందు 430 కి పైగా మార్కులు సాధించిన వారు 29, 400 కు పైగా మార్కులు సాధించిన వారు 89, అదే విధంగా సీనియర్ M.P.C లో 1000కి 985 మార్కులు సాధించిన డి.లోకేశ్వర్, కె. లిఖితలు సీనీయర్ బై.పి.ని నందు 1000 కు 977 సాధించిన విద్యార్థి కె. కిషోర్‌లు మొత్తం కళాశాల నందు జూనియర్ 98.4/ సీనియర్ నందు 99.1/ శాతం విద్యార్థులు పాస్ పార్సెంటేజ్ తో విజయం సాధించారు. రాష్ట్రస్థాయిలో ఇంటర్ ఫలితాలలో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థులు, విద్యా సంస్థలు ఛైర్మన్ శ్రీ ధర్మరాజు, డైరెక్టర్, పి. సూర్యనారాయణలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు.

# కవి సమయం

## ఓం నమో సింహగిరీశాయ

ఓం నమో సింహగిరీశాయ!
నమో ప్రహ్లాద వరదాయ!
నమో చందన దయానిధీ!
శ్రీ వరాహలక్ష్మి, నృసింహా!
సింహాద్రి! మీ దివ్య శ్రీ మంగళ,
శ్రీ దృవ రూపాన్ని సందర్శించుటమంటే...
మేము అక్షయ సిరులతో... నిత్యం
పరంపరగా... తుల తూగటం
అప్పన్నా! నాడు మీరు 'అర్జునునకు'
ఉపదేశించిన శ్రీ భగవద్గీత చరమశ్లోక,
శరణాగత దివ్య వైభవం మీరు నిత్యం
మీ తొలి పావంచా వద్ద భక్తికోటికి 'ఉపదేశం'
గోవిందా! మీరు శ్రీ చందనోత్సవం నుంచి
మళ్ళీ శ్రీ చందనోత్సవం వరకూ నిత్యమూ 'పరి'వర్తనం'తో
ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదన్న విషయాన్ని
మీకు తత్వోపదేశం నిత్యమా నిరంతరం.

...కవితా రచన
మహ్మద్ అబ్దుల్ అజీజ్
సెల్ : 8179950628

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : దశమి రా.12.43; రేవతి ఉ.10.13; వర్జ్యము లేదు.

గురువారం 23-06-2022

a **మేషం** : ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించ వలసి వస్తుంది. ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపి స్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి.

b **వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యో గులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది.

c **మిథునం** : చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభి స్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్ల స్వీకరిస్తారు. బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి.

d **కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం.

e **సింహం** : మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

f **కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అనుకూలిస్తాయి.

g **తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. h **వృశ్చికం** : విద్యార్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొం దిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. i **ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయ కులకు పదవి సమస్యలు అధిక మవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి.

j **మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. k **కుంభం** : కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు.

L **మీనం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రదింపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరిణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపిం చాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహిం చడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రితరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# ఎస్ఎఫ్ఐ, డిఓఎఫ్ఐ ఆధ్వర్యంలో సిఐటియు రాస్తారోకో




భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : అగ్ని పథ్ స్కీమ్ రద్దు చేయా లని సిఐటియు ఎస్ఎఫ్ఐ, డిఓ ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రవ్వ నర్సింగ రావు, ఎస్.అప్పల నాయుడు, శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ దీనివలన దేశ యువత నష్టపోవడమే కాకుండా, దేశ సార్వభౌమ త్వానికి దేశ రక్షణ రంగానికి తీవ్రమైన నష్టం జరుగు తుందని తెలిపారు. దేశ రక్షణ రంగంలో కాంట్రాక్టు పద్ధతి ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఈ దేశాన్ని అంబానీ, ఇతర పారిశ్రామిక కాంట్రాక్టర్లకు అప్పజెప్పడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఇది దేశానికి అంత శ్రేయస్కరం కాదని చెప్పారు.

ఇప్పటికే ఒక పక్క డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచుతూ, మరొక పక్క ఈ దేశాన్ని కాపాడే జై జవాన్, జై కిసాన్ లకు నష్టం కలిగించడం చేస్తున్నారనీ చెప్పారు. మొన్నటివరకూ రైతులు తమ కష్టాలు కోసం నిరాహార దీక్షలు చేస్తే సుమారు 700 మందిని పొట్టన పెట్టుకున్నారనీ అన్నారు. ఇప్పుడు జవాన్లు తమ పాత పద్ధతినే రిక్రూట్మెంట్ జరగాలని కోరుకుంటుంటే కొత్త కాంట్రాక్టు పద్ధతిలో తీసుకువచ్చి వీళ్లను చంపు తున్నారనీ ఆవేదన వ్యక్తం చేసారు. అంటే జై జవాన్ జై కిసాన్ ఇద్దరినీ కూడా పొట్టన పెట్టుకుంటున్నారనీ చెప్పారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకుని పాత పద్ధతిలోనే రిక్రూట్మెంట్ జరిపించాలనీ కోరారు.

అంతే కాకుండా మొన్న కాల్పుల్లో చనిపోయిన వారికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, గాయపడిన వారికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సి ఐ టి యు, డి వై ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ, ఇతర ప్రజా సంఘాలు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ అప్పారావు, ప్రవీణ్, ఏ కాబ్, సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఎయిర్పోర్ట్ టెర్మినల్ భవనం కార్యకలాపాలకు సిద్ధంగా ఉంది

## ఎయిర్పోర్ట్ అథారిటీ ఇండియా 60 కోట్లతో నిర్మించిన కొత్త టెర్మినల్ భవనం కార్యకలాపాలకు సిద్ధంగా ఉందని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కొత్త ఎయిర్పోర్ట్ టెర్మినల్ భవనం కార్యకలాపాలకు సిద్ధంగా ఉంది. ఎయిర్పోర్ట్ అథారిటీ ఇండియా 60 కోట్లతో నిర్మించిన కొత్త టెర్మినల్ భవనం కార్య కలాపాలకు సిద్ధంగా ఉందని ప్రకటించడానికి మేము సంతోషి స్తున్నాము. కోవిడ్ 19 కారణంగా ఇది కాస్త ఆలస్యం అయింది. గౌరవ ఎంపీ ఎం వి వి సత్య నారాయణ , ఏపిడి శ్రీ శ్రీనివాస్తో పాటు ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ సభ్యులు కె. కుమార్ రాజా , డి ఎస్ వర్మ మరియు ఓ. నరేష్ కుమార్ కొత్త టెర్మినల్ భవనం పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం అన్ని పనులు పూర్తికాగా, క్లీనింగ్ పనులు మాత్రమే కొనసాగుతున్నాయని, కస్టమ్స్/ ఇమ్మిగ్రేషన్ కంప్యూటర్లను కొత్త టెర్మినల్కి మార్చడం మాత్రమే పెండింగ్లో ఉందని అన్నారు. కొత్త భవనం ఇప్పుడు ఉన్న భవనాల కంటే రెండు రెట్లు ఎక్కువ మంది ప్రయాణీకులను కూర్చునే సదుపాయం, దేశీయ మరియు అంతర్జాతీయ టెర్మినల్లో ప్రయాణీకులు సజావుగా వెళ్లడానికి సహాయపడుతుందని తెలిపారు. పూర్తి వాణిజ్య కార్యకలాపాల కోసం దీనిని ట్రయల్ టెస్టు గా ప్రారంభించేందుకు ప్రయాణికులను అనుమతించమని , ఏపి డి ని కోరామని అన్నారు.

అందుకు ఆయన అంగీకరించి అందుకు సంబంధించిన అనుమతి కూడా పొందినట్లు తెలియజేశారు.

కొత్త ఎన్ 5 టాక్సీ ట్రాక్ తో పాటు, ఇటీవల అదనపు పార్కింగ్ లు జోడించబడ్డాయి మరియు కొత్త అంతర్జాతీయ టెర్మినల్, వైజాగ్ విమానాశ్రయం ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రయాణీకుల రద్దీని రెండింతలు సులభంగా నిర్వహించడానికి మార్గంలో ఉందని కూడా తెలిపారు. టెర్మినల్ భవనం విస్తరణతో ప్రస్తుతం ఉన్న 20,000 చదరపు మీటర్లకు అదనంగా 10,000 చ.మీ. స్థలం జోడించబడుతుందని అదనపు స్థలం అంతర్జాతీయ రాకపోకలు మరియు నిష్క్రమణల కోసం ప్రత్యేకంగా ఇది దేశీయ ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుందని అన్నారు. "కొత్త టెర్మినల్ భవనంలో ఆరు పార్కింగ్ బేలు మరియు మూడు ఏరో-బ్రిడ్జిలు ఉన్నాయని మరో ఆరు ఇప్పటికే పనిచేస్తు న్నాయని ఇది ఒకేసారి 12 విమానాల పార్కింగులకు సులభతరం చేస్తుందని ఒక గంటలో 12 విమానాలు ల్యాండ్ మరియు టేకాఫ్ చేయగలవని, ఒకేసారి 3,000 మంది ప్రయాణికులను విమానాశ్రయం ద్వారా ప్రయాణం నిర్వహించవచ్చని, టెర్మినల్ బిల్డింగ్ విస్తరణ వల్ల అదనపు స్థలం సమకూరడం వలన పాసింజర్ల మధ్య సామాజిక దూరాన్ని పాటించడానికి సహాయపడుతుందని తెలిపారు.

రెండు కొత్త బ్యాగేజీ హ్యాండ్లింగ్ బెల్టు లు మరియు 4 అదనపు బయటకు వెళ్లే గేట్లు జోడించబడ్డాయని పాత టెర్మినల్ బిల్డింగ్ కు సమీపంలో ఉన్న ఆప్రాన్ వద్ద పైన ఉన్న వాటికి అదనంగా నాలుగు పార్కింగ్ బేలు ఉన్నాయని ఈ పార్కింగ్ బేలు ఇప్పుడు నాన్-షెడ్యూల్డ్ ఎయిర్క్రాఫ్ట్ మరియు వీ ఐ పి విమానాల కదలికల కోసం ఉపయోగించబడుతున్నాయని అన్నారు. 2020-21 సంవత్సరంలో 11,13,516 ప్రయాణికులు కాగా, 2021-22లో విశాఖపట్నంలో మొత్తం 16,10,483 ప్రయాణికులు ఉన్నారు. విమానాల రాకపోకలు గతేడాది కంటే 39.5% పెరిగి 14,878గా ఉన్నాయని గత సంవత్సరం కంటే కార్గో టన్ను 4326 టన్నులు 14.5% పెరిగిం దని అన్నారు. ఈ విమానాశ్రయం 2018-19 ఆర్థిక సంవత్సరానికి విశాఖపట్నం విమానాశ్రయం నుండి 2.85 మిలియన్ ప్రయాణికుల సామర్థ్యం కోవిడ్-19 కీ ముందు కలిగి ఉందన్నారు. సుమారు 28,53,990 ప్రయాణికులు ఆ సమయంలో ప్రయాణించారు.

## వార్డులో పర్యటించిన

# కార్పొరేటర్ మాదంశెట్టి దంపతులు



అనకాపల్లి( విజయభాను న్యూస్) : 84 వ,వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చిన తల్లి నీలబాబు.. చిన్న రాజుపేట,పిళ్ళా వారి వీధి, పప్పుల వీధి, నెయ్యల వీధి కుంచా వారి వీధి ప్రాంతా లలో పర్యటన చేసి శాని టేషన్, త్రాగునీరు, సరఫరా విషయంపైన, విద్యుత్ దీపాలు నిర్వహణ గురించి తెలుగుదేశం పార్టీ కార్యకర్త లతో ఆయా శాఖల సిబ్బం దితో పర్యటన జరిగింది.. జీవీఎంసీ పరిధిలో ఈ ప్రాంతాలలో ఉన్నసమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పర్యటన చేయడం జరిగిందని నీలబాబు తెలిపారు. అనంతరం గొల్లవీది అంగన్వాడీ కేంద్రం పరిశీలించడం జరిగింది!! ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పిలి జగన్, పిళ్ళా తారకేశ్, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ దీక్ష వాయిదా

కాట్రేనికోన : చెయ్యరు లో ఆక్వా రైతులు బుధవారం నిర్వహించ తలపెట్టిన ఆమరణ దీక్షలు వాయిదా వేశారు కాట్రేనికోన ఎస్ఐ షేక్ జబీర్ ఆందోళనకారులతో చర్చలు నడిపారు ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున దీక్షలు చేయకూడదని చెప్పారు చెయ్యేరులో ఆక్వా షెడ్యూల్ కు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యక్తిపై కాట్రేనికోన పోలీస్ స్టేషన్లో బాధిత రైతుల్లో ఒకరైన త్సవటపల్లి నాగభూషణం ఫిర్యాదు చేశారు సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోకపోతే ఈ విషయమై భవిష్యత్తులో బాధిత రైతాంగం దీక్షలో వైపు ముగ్గు చూపే అవకాశం ఉందని తెలిపారు.

## ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి

# బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది

## 120 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్




అనంతగిరి (విజయభాను, న్యూస్) : అల్లూరి సీతా రామరాజు జిల్లా అనంతగిరి మండలం అనంతగిరి పంచా యితీ బెడ ్డగూడ (లక్ష్మీ పురం)గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు అధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్య క్రమంలో అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అంతకు ముందు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రావణ కుమార్ కు ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ 120మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ పాలన ప్రజలకు బ్రతకడానికి గుది బండలా మారిందని వైసిపి ప్రభుత్వం డ్వాక్రా మహిళలు దాచుకున్న పొదుపు డబ్బులు దారిమళ్లిం చిన ఘనత ఈప్రత్వానికే. చెందుతుందని అదే విధంగా గిరిజన ప్రాంతాల్లో ఎమ్మెల్యేగా గెలిపించిన ఎమ్మెల్యేలు కనీసం గ్రామంలో అభివృద్ధి చేయలేని పరిస్థితిలో ,ఈప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు అదే విధంగా రైతులకు సబ్సిడీ రూపంలో . ఋణములు ఇవ్వలేని దుస్తితి నెలకొందని ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించిన దౌర్భాగ్య స్థితిలో ఉందని గత ప్రభుత్వం హాయంలో గిరిజనులకు ఉచిత విద్యుత్, బైక్ అంబులెన్స్ పెట్టి ఉచిత సేవలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందని రోడ్డు,మంచినీటి సౌకర్యం కల్పించలేని పరిస్తితిలో గిరిజన ఎమ్మెల్యే ఎంపీలు ఉన్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని టీడీపీ బలోపేతానికి కృషి చేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని టీడీపీ నాయకులకు కార్యకర్తలకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జిబాబు,అరకు వేలి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్,జిల్లా కార్యవర్గ సభ్యులు జోగులు,అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పెరుమాల నిర్మల,అరకు పార్లమెంట్



ఐటీడీపి అధ్యక్షుడు కూడ వెంకట రావు,అరకు పార్లమెంట్ మహిళ అధ్యక్షు రాలు కళావతి,అరకువేలి మండల ప్రధాన కార్యదర్శి ద్రౌపతి, కొత్తూరు వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర,అరకు అసెంబ్లీ ఐటీడీపి కో కన్వీనర్ శివ సాగర్,టీడిపి సీనియర్ నాయకులు బిడ్డ లక్ష్మణ రావు,, నీరజ ,నూక రత్నం,శెట్టి వినయ్, బాబూరావు, బాలరాజు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్యామ్, రవీంద్ర నాయక్ ,గ్రామస్తులు జోగారావు, సుక్రయ్య, స్వామి, వంతల ప్రసాదరావు, సన్యాసి రావు తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 24, 25న విశాఖపట్నం సింపోజియం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : యూనివర్సిటీ ప్లాటినం గెస్ట్ హౌస్లో ఈ నెల 24, 25 తేదీలలో ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వ హించే 'విశాఖ పట్నం సింపో జియం' పోస్టర్ను మంగళ వారం పౌర గ్రంథా లయంలో యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.పాపు నాయుడు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ధాన్ ఫౌండేషన్ గత 23 సంవత్స రాలుగా విశాఖపట్నం మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని మురికి వాడల్లో అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలను ఒక చోటికి చేర్చే విశాఖపట్నం సింపోజియం అనేది అభివృద్ధిలో ఒక ముందడుగు అవుతుందన్నారు. ఫౌండేషన్ ప్రోగ్రాం లీడర్ డాక్టర్ కె.రమాప్రభ మాట్లాడుతూ, ధాన్ ఫౌండేషన్ గత 20 సంవత్సరాలుగా మదురైలో రెండేళ్లకొకసారి మదురై సింపో జియం నిర్వహిస్తోందని, ఇప్పుడు ప్రాంతీయ సింపోజియంలను నిర్వహిస్తోందని తెలిపారు.

అందులో భాగంగానే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల సింపోజియాన్ని విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సింపోజియంలో ప్రతిరోజూ రెండు పీపుల్ కన్వెన్షన్లు, మూడు వర్క్ షాపులు ఉంటాయని తెలిపారు.

# తరగతి గదులకు శంకుస్థాపన చేసిన భాస్కర్



అనకాపల్లి (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 80 వార్డ్ తాడి గ్రామంలో నాడు-నేడు, ఈ కార్యక్రమంల లో భాగంగా జీవీఎంసీ స్కూల్లో 24 లక్షల రూపాయలతో రెండు తరగతి గదుల నిర్మాణానికి బుధవారం 80వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అన్ని కార్పొరేట్ స్కూల్ కి దీటుగా అభివృద్ధి చేయడమే కాకుండా, నాణ్య మైన విద్య అందిస్తు న్నామని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీస్కూల్ చైర్మన్ ఎం ప్రసాద్, ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ శీలం నదియా, వైస్ చైర్మన్ పి బాలు, పి రాంప్రసాద్, ఎం గణేష్, వైసిపి నాయకులు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## చెయ్యేరులో ఆక్వా రైతుల పంట విరామం

# అధికారుల తీరుకు నిరసనగా ఆమరణ దీక్షకు పిలుపు

కాట్రేనికోన : కోనసీమ వరి రైతాంగం పలు మండలాల్లో పంట విరామాన్ని ప్రకటించింది అమ్ముకున్న ధాన్యానికి సకాలంలో డబ్బులు పడడం లేదని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో చేలు ముంపుకు గురవుతున్నాయని క్రాప్ ఇన్సూరెన్స్ అర్హులకు అందడం లేదని పలు డిమాండ్లతో పంట విరామం ప్రకటించడంతో అధికారులు వారిని ఒప్పిం చేందుకు నానా తంటాలు పడుతున్నారు తాజాగా కాట్రేనికోన మండలం చెయ్యేరు ఆక్వా రైతాంగం కూడా తమ సమస్యలు పరిష్కరించకపోతే పంట విరామం ప్రకటించడంతో పాటు ఆమరణ దీక్షకు దిగుతామని హెచ్చరించారు 4 రోజుల క్రితం కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు కౌశిక్ ను కలిసి తమ సమస్యలు ఏకరువు పెట్టారు అయితే క్రింది స్థాయి అధికారులు ఈ విషయమై పట్టించుకోకపోవడంతో తాము చేసేదిలేక పంట విరామం ప్రకటిస్తున్నామని ఆక్వా రైతాంగం యూనియన్ నాయకుడు త్సవటపల్లి నాగభూషణం పేర్కొన్నారు ప్రతియేటా జూన్ నెలలో చెరువులో నీరు పెట్టడం జూలై నెలలో సీడ్ వేసుకోవడం అక్టోబర్లో పంట తీసే విధంగా పంట షెడ్యూలు ను అమలాపురం డ్రైయిన్ కు ఇరువైపుల ఉన్న ఆక్వా రైతులు ఏర్పాటు చేసుకున్నారని అయితే ఒక వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడని దీనివల్ల మిగతా రైతాంగం నష్టపోతారని ఈ విషయమై అధికారులకు తెలియపరిచిన స్పందించక పోవడంతో పంట విరామం ప్రకటించడంతో పాటు ఆమరణ దీక్షకు దిగుతున్నట్లు ఆయన తెలిపారు

# ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఫిట్జీ విద్యార్థుల ప్రతిభ











విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఫిట్జీ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమమైన మార్కులతో ఉత్తీర్ణులయినారు. ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఏ భవాని శంకర్ మరియు పి. మేఘన 464/470 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, పి.ఆంకాంక్ష మరియు మోతికా సౌమ్య 463/470 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. వైష్ణవి 461/470 మార్కులతో తృతీయ స్థానంలో నిలవగా, దేవీప్రసాద్, భువన్ ప్రీతమ్, బి. ప్రీతమ్, ఇందిరా సుథియ, బి. మన్విత, నాగసాయి దత్తు, సాహితి 460/470 మార్కులు పొందారు. 369 మంది విద్యార్థులు 'ఏ' గ్రేడ్ లో ఉత్తీర్ణులయినారు. ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఓం రాగ దత్త తోట 984/1000 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండగా, కలవల నవ్య 983/1000 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉన్నది. ఎ.అనీష్ మరియు డి.మహిమ 981/1000 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఆలపాటి సాయి సాహితి మరియు పి.ప్రణయ్ 980/1000 మార్కులు పొందారు. 232 మంది విద్యార్థులు ఏ' గ్రేడ్ లో ఉత్తీర్ణులయినారు. ఈ సందర్భంగా మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ పెండేల మస్తాన్ రావు గారు మాట్లాడుతూ ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, వారి తల్లి తండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

## భారత రాష్ట్రపతి అభ్యర్థిగా ఆదివాసీ మహిళా ద్రౌపది ముర్మని ప్రకటించడంపై హర్షం ప్రకటించిన రాష్ట్ర దండకారణ్య ఉద్యోగ సమితి నేతలు



అనంతగిరి(విజయభాను న్యూస్) : 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో ఒక ఆదివాసీ మహిళను దేశ ప్రథమ పౌర అబ్యార్ధిగా ప్రకటించడంపై లిదండకారణ్య రాష్ట్ర అధ్యక్ష, ముఖ్య కార్యదర్శులు సమరెడ్డి మాణిక్యం, ఎల్‌బి.కామేశ్వరవులు హర్షం ప్రకటించారు.ఆదివాసీ మహిళకు దేశ ఉన్నత పౌర పీఠంలో రాష్ట్రపతి హెూదా స్థానం కల్పించడం దేశ చరిత్రలో ఇదొక గొప్ప పరిణామమని డిఎల్ఓ, డీఇఓ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ దేశానికి మూల పురుషులు ఆదివాసులే, సృష్టికి మూలం ఆదివాసులే , దేశ సంస్కృతి ఆదివాసులదే నని మేధావులా, విద్యా వంతులా ప్రసంగాల్లో ఇన్నాళ్లు వింటున్నాం, అది నిజమేనని 75సంత్సరాల స్వతంత్ర దేశ చరిత్రలో నేటి పాలకులు దేశ ఆదివాసులను రాష్ట్రపతి అబ్యార్థిత్వం ద్వారా గుర్తించిన్న ట్లయ్యిందని డిఎల్ఓ నేతలు అభిప్రాయ పడ్డారు. దేశంలో తమ ఉనికి కోల్పోతున్న ఆదివాసులకు ఏదొక గొప్ప పరినామంగా భావిస్తున్నామని దీన్ని పార్టీలకతీతంగా స్వాగత్తిస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. ద్రౌపది ముర్మలి ఒక ఆదివాసుల మనుగడకోసం పోరాటం చేసిన సంతాల్ సంతతికి చెందిన కుటుంబ ఆదివాసీ బిడ్డా కావడం మరో గొప్ప విషయం. ద్రౌపది ముర్మ రెండు సార్లు ఒడిస్సాలో రాష్ట్రంలో శాసనసబ్యులు గా,ఒకసారి మంత్రిగా, ఐదేళ్లు ఝార్ఖండ్ మొట్ట మొదటి గవర్నర్ గా మొదలగు పదవులు చేపట్టిన రాజకీయ వేత్తగా ఉంటటం నేడు భారత రాష్ట్రపతి అబ్యర్థిగా ప్రకటించ బడటం సామాన్య విషయం కాదని అన్నారు. ఏదేమైనా కనుమరుగై పోతున్న రాజ్యాంగ 5వ షెడ్యూల్ ఆదివాసీ చట్టాలను కాపాడుకొనే అవకాశం మనకు వచ్చిందని దండకారణ్య రాష్ట్ర కమిటీ అధ్యక్షులు యస్, మాణిక్యం, ముఖ్య కార్యదర్శి యల్ బి.కామేశ్వరావు, మరియు రాష్ట్ర కమిటీ, హర్షం ప్రకటించారు

# మాకొద్దు ఈ అంగన్వాడి కేంద్రం

## ములీయగుడ గ్రామస్తులు తీర్మానం




అనంతగిరి (విజయభాను న్యూస్) : మండల పరిధిలో గల టోకురు పంచాయతీ ములియగూడ గ్రామం లో ఉన్న అంగన్వాడి మాకు వద్దు మా పిల్లలు ని పంపించము అని ఇప్పటికీ 20 రోజులుగా బహిష్కరించి సమస్య ను పరిష్కరించాలి అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సుమారు 36 మంది పిల్లలు ఉన్న ఈ అంగన్వాడి కేంద్రంలో ఇటీవలికాలంలో ఆయా పోస్టు కు నోటిఫికేషన్ విడుదలైంది. దీనికి గాను 5 గురు మహిళలు దరఖాస్తు చేశారు. అందులో బూర్జబారిక శశిప్రియ కు పోస్టు కేటాయింపు జరిగింది. ఈమె మా గ్రామం కాదు కాని ఈమెకు ఏ విధంగా నియమించారో అర్థం కావడం లేదని నిబంధనలు కు విరుద్ధంగా ఈ నియామకం జరిగింది అని ఈ విషయం పై ఉన్నతాధికారులు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అందుకు ఈ ములియగూడ అంగన్వాడి కేంద్రం కి మా పిల్లలు ని పంపించము అని గ్రామస్తులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టోకురు సర్పంచ్ మొస్య బుధవారం నాడు ఈ అంగన్వాడి కేంద్రం దగ్గరకు వెళ్లి పిల్లల భవిష్యత్ ఆలోచించుకొని కేంద్రానికి పిల్లలు ను పంపించాలని తల్లిదండ్రులు కు నచ్చజెప్పగా మా గ్రామ వాసులకు అన్యాయం జరిగినప్పుడు మేము ఎందుకు పంపిస్తామని ప్రశ్నించారు. సమస్య పరిష్కరించి నిబంధనల ప్రకారం స్థానికులు కు ఈ పోస్టు కేటాయింపు జరిగిన తరువాత పిల్లలు ని పంపిస్తామని తేల్చిచెప్పారు. ఈ అంగన్వాడి కేంద్రం పరిధిలోని పులగూడ, బోడగుడా, ములియగూడ గ్రామాల నుంచి పిల్లలు, బాలింతలు, గర్భిణీలు వస్తుంటారని సర్పంచ్ తెలిపారు. ఈ విషయం పై పాడేరు ఐటిడిఎ పి.ఓ రొణంకి గోపాలకృష్ణ దృష్టి కి సర్పంచ్ మొస్య తీసుకుని వెళ్లగా ఈ కేంద్రం కు సమస్య పరిష్కారం అయ్యేవరకు ఇన్ ఛార్జ్ ఆయాను నియమించి సమగ్ర దర్యాప్తు నిర్వహించి అర్హులకు నియమిస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ మొసియా తెలిపారు.

## వేములవలస వివాహ మహొత్సవ వేడుకల లో మాజీ మంత్రి గంటా



ఆనందపురం: ఆనందపురం మండలం లోని వేములవలస గ్రామంలో జరుగుతున్న వివాహ మహొత్సవ వేడుకలకు మాజీ విద్యా శాఖ మంత్రి, విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజ రయ్యారు. పార్టీ కేడర్ అంతా ఉత్సాహంగా అతని వెంట పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించి అనంతరం క్యాడర్తో ఆయన మాట్లాడారు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకు వెళ్లి వారిని జాగృతం చేయాలని సూచించారు. టీడీపీకి భీమిలి నియోజకవర్గం కంచు కోటగా మరోసారి నిరూపించాలని కోరారు. అంతర్గత విభేదాలు పక్కన పెట్టి అందరూ శ్రమిం చాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో...

వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ టిడిపి టెక్కలి నియోజకవర్గ పరిశీలకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు ,మాజీ సర్పంచ్ పాండ్రంకి అప్పలరాజు, ఎంపీటీసీ దొంతల కనకరాజు, కోరాడ వెంకటేష్ , బోధ నారాయణ అప్పుడు, కోరాడ రమణ తది తరులు పాల్గొన్నారు.

# బొర్రా, టోకురు సచివాలయాలు ఆకస్మిక తనిఖీ చేసిన పాడేరు ఐటిడిఎ పివో




అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలంలోని బొర్రా, టోకురు సచివాలయాలను ఐటీడీఏ పివో గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం సిబ్బంది తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధులు నిర్వహించేది ఇలాగేనా అంటూ మండిపడ్డారు.

సచివాలయంలో స్పందన నిర్వహించకపోవడంతో పాటుగా రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని, తీరు మార్చు కోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన టోకురు సచివాలయంలో తనిఖీ చేసే సమ యంలో కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో ఆమెకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని, ఎంపీడీఓ నగేష్ కు ఆదేశించారు. విధి నిర్వహణలో కనీస బాధ్యత నిర్వహిం చాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

మండల తహశీల్దార్ వెంకట వర ప్రసాద్, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో క్రైట్స్ విద్యార్థుల ప్రభంజనం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో అచ్యుతాపురం క్రైట్స్ కాలేజీ అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు క్రైట్స్ కాలేజీ కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి బుధ వారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బి మధుశ్రీ 462/470, శివకుమార్ రాజు 460/470 సాధించారన్నారు. ఈ సందర్భంగా జూని యర్, సీనియర్ ఇంటర్ ఫలితాలలో అత్యు త్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ అప్పలనాయుడు , డైరెక్టర్స్ గణేష్ , సన్యాసి రావు , శంకర్రావు , నాగేశ్వర రావు, ప్రసాద్ ,అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# భీమవరం అంగన్ వాడి భవనం పూర్తి చేయండి



అనంతగిరి : కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అంగన్వాడి శాశ్వత భవనాలు మంజూరు చేయడం జరిగింది, మండలంలో గుమ్మ కోట పంచాయతీ భీమవరం గ్రామంలో 100 కుటుంబాలు కలవు,అంగన్వాడి కేంద్రంలో పిల్లలు 26 మంది, గర్భిణీలు 4మంది, బాలింతలు 3, మంది, మొత్తం 33మంది ఉన్నారు, అయితే నాలుగేళ్ల క్రితం మంజూరు చేసిన భవనం కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపట్టారు భవనం పూర్తి చేయకుండా వదిలి వేయడం జరిగింది, దీంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ప్రక్కనే ఉన్న గవర్నమెంట్, పాఠ శాలలో, అంగన్వాడీ కార్యకర్త, అంగన్వాడీ ఆయా పాఠశాలప్రధానోపాధ్యాయుని తో మాట్లాడి, అంగన్వాడి పిల్లలకి స్కూల్లో ఆట పాటలు, వంట, ఓర్పు ఒకే రూమ్ లో పెట్టడం వలన, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుంది, అంగన్వాడి భవన నిర్మాణానికి గుత్తేదారుడు నిర్లక్ష్యమో, అధికారుల నిర్లక్ష్యమో, రాజకీయ నాయకుల అసమర్థత తో, ప్రభుత్వ వైఫల్యం ఏమో కానీ పిల్లలకు శాపంగా మారింది ,అంగన్వాడి భవనం పనులు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన పనులు మాత్రం పూర్తి కాలేదు, స్కూల్లో ఒక రూమ్ ఇవ్వడం వలన ఆటలు పాటలు వంట-ఓర్పు ఒకే రూమ్ లో జరగడం వలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారు, అది .కారులు, దీనిపై శ్రద్ధ వహించి భవనం పూర్తి చేయించాలని పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆగిపోయిన అంగన్వాడీ భవనం పూర్తి చేసి అప్పగించ వలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు,

## 30 కుటుంబాలు జనసేనలో చేరిక

కృష్ణదేవిపేట : గొలుగొండ మండలం సీహెచ్ నాగాపురంలో వైసీపీ పదవికి రాజీనామా చేసిన లోవబాబుతోపాటు 30 కుటుంబాల సభ్యులు స్థానిక నాయకుడు రేగుబల్ల శివ ఆధ్వర్యంలో తమ పార్టీలో చేరినట్టు జనసేన నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు రాజాన సూర్యచంద్ర చెప్పారు. మంగళవారం నాగాపురంలో సూర్యచంద్ర, నర్సీపట్నం టౌన్ 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య సమక్షంలో పార్టీలో చేరినట్టు ఆయన చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు జనసేన బలోపేతానికి గ్రామ స్థాయిలో కృషిచేస్తున్నట్టు ఆయన చెప్పారు.

# ఈ ఆహారాలతో క్యాన్సర్లను నిరోధించవచ్చు



క్యా...న్స...ర్... ఈ మూడక్షరాల్ని తలుచుకుంటేనే మృత్యువు కళ్లముందు మెదులుతుంది. ఆ భయానికి ప్రధాన కారణం.. చెడు అలవాట్లు, అపోహలు, అనుమానాలు, అవగాహన రాహిత్యం వల్లనేనని నిపుణులు చెప్తున్నారు. శరీరంలోని కణాలు క్రమబద్ధంగా విభజన చెందడంలో అదుపుతప్పడం వల్ల కణాలు క్షీణించకుండా సమూహం ఏర్పడి కణితిలా మారుతాయి. ఇవే క్యాన్సర్ వ్యాధికి దారితీస్తాయి. వీటిలో కొన్ని అపాయకరమైనవి. కాగా, మరికొన్ని నిరపాయకరమైనవి ఉంటాయి. అనువంశికత, జీవనశైలి, ఆహారపుటలవాట్లు, మద్యం సేవించడం, తంబాకు, సిగరెట్ అలవాట్లు క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. క్యాన్సరును ఖచ్చితంగా నివారించే పద్ధతి ఏదీ లేదు. అయితే కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వచ్చే అపాయాన్ని కొంతవరకూ నివారించుకోవచ్చు. క్యన్సర్ అనగానే భయపడిపోవడం కన్నా.. అసలు ఎందుకు వస్తుంది..? వచ్చినప్పుడు ఎలా గుర్తించాలి..? రాకుండా ఎలాంటి జీవనశైలిని అలవర్చుకోవాలి..? ఎలాంటి ఆహారాలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్లకు చెక్ పెట్టొచ్చు..? అనే విషయాలను తెలుసుకోవాలి. మనం తీసుకునే ఆహార పదార్థాలతో క్యాన్సర్లు వస్తాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తుండగా.. పలు రకాల ఆహారాలతో క్యాన్సర్లకు చెక్ పెట్టొచ్చని డాక్టర్లు చెప్తున్నారు. విటమిన్ బీ ఎక్కువగా లభించే ఆహారాలు, ఉదయం అల్పాహారంగా తీసుకొనే తృణధాన్యాలు, గోధుమ ఉత్పత్తుల్లోని ఫోలేట్ అనే రసాయనం కోలన్, రెక్టమ్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా మనల్ని రక్షిస్తాయి. వెల్లుల్లి జాతికి చెందిన ఆహారాలతో పాటు ఒమెగా 3-ఫ్యాటీ ఆసిడ్స్ ఎక్కువగా ఉండే సాల్మన్ చేపలు, వాల్‌నట్, లిన్‌సీడ్ ఆయిల్‌తో మెదడు క్యాన్సర్లను నివారించవచ్చు.

ముదురురంగు పండ్లు, ఆకుకూరలతో పాటు విటమిన్ ఏ ఎక్కువగా ఉండే బొప్పాయి, క్యారట్, మామిడి వంటి తాజాపండ్లతో నోరు, గొంతు క్యాన్సర్లను నివారించవచ్చు. గుడ్లు ఎక్కువగా తీసుకొనే మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందని కొన్ని పరిశోధనలు వెల్లడించాయి. విటమిన్-సీ అధికంగా ఉండే నిమ్మ, నారింజ, ద్రాక్ష, జామ ఎక్కువగా తినడం వల్ల చర్మక్యాన్సర్ తగ్గే అవకాశం ఉన్నదని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

కాల్షియం సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు కాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని గుర్తించారు. ప్రోటీన్లను అధికంగా కలిగి ఉన్న సోయా, ఫ్లేవర్డ్ సోయా పాలు, స్నాక్స్ వంటి వివిధ రకాలలో మార్కెట్లో ఇప్పుడు అందుబాటులో దొరుకుతున్నాయి. అధికంగా కాల్షియం లభించే పెరుగు, పాలు, అరటిపండ్లు, వంటి వాటిని ఆహారంలో తప్పక భాగం చేసుకోవాలి. పాలీఫీనాల్స్ ఎక్కువగా ఉండే గ్రీన్-టీ, దానిమ్మ కూడా ప్రోస్టేట్ క్యాన్సర్ కణాల వ్యాప్తిని సమర్థంగా అదుపు చేస్తాయి. బ్రకోలీ, కాలీఫ్లవర్‌తో ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారించవచ్చని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. బెర్రీలు, చెర్రీలు, టొమాటో, బ్రాకోలీతోపాటు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే మాంసాహారం, చేపలు, గుడ్లతోనూ ఎముక క్యాన్సర్ నివారించుకోవచ్చు. బీన్స్, అవిసె, సోయా, ద్రాక్షపండ్లు తీసుకోవడం వల్ల కూడా క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. విషయాలు తెలుసుకోవాలి..

క్యన్సర్ వ్యాధికి గురైన వారు తాము ఎదుర్కొంటున్న రకం క్యాన్సర్ గురించిన విషయాలు తెలుసుకోవాలి. చికిత్స సమయంలో, చికిత్స తర్వాత సైడ్ ఎఫెక్ట్స్ ఎలా ఉంటాయో అర్థం చేసుకొని మసలుకొనేలా ప్రిపేరవ్వాలి. మీరు ఎదుర్కొంటున్న క్యాన్సర్ గురించి కుటుంబసభ్యులతోగానీ, స్నేహితులతోగానీ, కౌన్సిలర్‌తోగానీ చర్చిస్తూ ఉండాలి. అధునాతన చికిత్సల గురించి తెలుసుకొంటూ వాటిని పొందేందుకు వీలు చేసుకోవాలి. ఆందోళనను తగ్గించుకోవడానికి యోగా, మెడిటేషన్, హిప్నాటిజం, తైచీ, అరోమాథెరపీ వంటివి చేయాలి. వీలు చిక్కినప్పుడు అధీకృత నిర్వాహకులచే మసాజ్ చేయించుకోవాలి. చికిత్స నిర్వహణకు ఖర్చు తడిసిమోపెడవుతున్నందున వ్యయంపై దృష్టిసారించాలి. కంటి నిండా నిద్రపోయేలా బెడ్రూంను సిద్ధం చేసుకోవాలి. నిద్రాభంగం కలుగకుండా చూసుకోవాలి. నిత్యం పరిశుభ్రంగా స్నానమాచరిస్తూ శుభ్రమైన వస్త్రాలు ధరించాలి. అదేవిధంగా శరీరంపై అవాంఛిత రోమాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి. ఎప్పుడూ పది మందితో కలిసి ఉండేలా కలివిడిగా ఉండటం ద్వారా సంతోషంగా మెలగవచ్చు.

### ముందస్తు జాగ్రత్తలు

మన శరీరం బరువు అతిగా ఉండటం వల్ల కొన్నిరకాల క్యాన్సర్లు మన అవయవాలపై దాడిచేసే ప్రమాదమున్నది. అందుకని మితంగా ఆహారం తీసుకోంటూ సిగరెట్, మద్యం మానుకోవడం చాలా అవసరం. రెడ్ మీట్‌ను మొత్తానికి దూరంగా పెట్టాలి. బయటి వాతావరణంలో తిగిరే వారికి అల్ట్రా వయోలెట్ రేస్ కారణంగా చర్మ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నందున సన్‌స్క్రీన్ లోషన్స్ వాడుకోవాలి. సాధ్యమైనంత ఎక్కువగా కూరగాయలు తీసుకోవాలి. అయితే విటమిన్ సప్లిమెంట్స్ తీసుకొంటున్నాం మాకేం మందులు, ఆహారాలు అవసరం లేదని అనుకోవద్దు. సప్లిమెంట్స్ కూరగాయలు, పండ్లకు సరిరావని గుర్తించాలి. వీలైనంత వరకు చక్కెర తినకుండా జాగ్రత్తపడాలి. కూల్‌డ్రింక్స్, ఆర్టిఫీషియల్ డ్రింక్స్, మిఠాయిలు, ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం మానేయాలి. వీలైతే బెల్లం వాడుకోవాలి. అందుబాటులో ఉన్న వైద్యుడి వద్దకు వెళ్లి హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. నిత్యం కనీసం అర్థగంటసేపైనా వ్యాయామం చేయడం ద్వారా హార్మోన్స్ విడుదలై కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి. అలాగే బరువు కూడా తగ్గించుకోవచ్చు.



# పుచ్చపండు లాంటి ఆరోగ్యం!



ఎండకాలం వస్తోందనగానే అందరి చూపు పుచ్చపండ్ల మీదికి మళ్లుతుంది. ఎర్రటి గుజ్జుతో కూడి, చూడగానే నోరూ రించే వీటిల్లో నీటిశాతం చాలా ఎక్కువ. సుమారు 95% వరకూ నీరే ఉంటుంది. పుచ్చపం డులో బీటా కెరొటిన్, విటమిన్ సి వంటి పోషకాలు దండిగా ఉం టాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు గానూ పనిచేస్తాయి. అంటే రోగని రోధకశక్తి పెంపొందటానికి తోడ్పడతా యన్నమాట. పుచ్చపండు మాత్రమే కాదు.. తీయ దోస (హనీడ్యూ), ఖర్బూజా (క్యాంటలోప్) సైతం దీని కోవకు చెందినవే. ఖర్బూజాను ఒక ముక్క (80 గ్రాములు) తిన్నా ఆ రోజుకు అవసరమైన విటమిన్ సి, విటమిన్ ఎ మోతాదులో సగం వరకు లభిస్తాయి. వీటిల్లోని పోషకాలు మన ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయో చూద్దామా.

**కంటి చూపు మెరుగు:** పుచ్చపండు గుజ్జు ఎర్రటి రంగులో ఉండటానికి కారణం బీటా కెరొటిన్. ఇది చర్మం, ఎముకలు ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యం. వయసు పెరుగుతున్నకొద్దీ కంట్లోని రెటీనా మధ్యభాగం క్షీణించటం మూలంగా చూపు తగ్గిపోయే సమస్యనూ ఇది నివారిస్తుంది. ఖర్బూజాలోని ల్యూటీన్, జియాగ్జాంతీన్ సైతం కంటి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి.

**రక్త ప్రసరణ ఉత్తేజం:** పుచ్చపండు గుజ్జు, తొక్కలో సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం దండిగా ఉంటుంది. ఇది నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా ప్రేరేపిస్తుంది. ఫలితంగా రక్తనాళాలు విప్పారతాయి. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**రక్తపోటు అదుపు:** పొటాషియం మూత్రం ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో రక్తపోటు తగ్గుముఖం పడుతుంది. అందువల్ల పొటాషియం తగినంతగా లభించాలంటే పుచ్చపండు తింటే సరి. ఇలా రక్తపోటు అదుపులో ఉండేలా చేసుకోవచ్చు. మరోవైపు దీనిలోని లైకోపేన్ గుండెజబ్బు ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది.

**పుండ్లు మాన్పుతుంది:** ఆర్జినైన్ అనే అమైనో ఆమ్లం ఉత్పత్తి కావటంలో పుచ్చపండులోని సిట్రులిన్ పాలు పంచుకుంటుంది.

# ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!

మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..

**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట.

# మద్యంతో మరింత చలి!

చలి నుంచి కాపాడుకోవటానికి కొందరు మద్యం తాగటం చూస్తుంటాం. దీంతో లాభం కన్నా నష్టమే ఎక్కువ. మద్యం తాగిన తర్వాత ఒళ్లు కాస్త వెచ్చబడినట్టు అనిపించటం నిజమే. అయితే ఇదేమీ ఎక్కువసేపు ఉండేది కాదు. తాత్కాలిక ప్రభావమే. మద్యం రక్తనాళాలు విప్పారేలా చేస్తుంది. ముఖ్యంగా చర్మం కింది సూక్ష్మ రక్తనాళాలు విప్పారతాయి. దీంతో చర్మానికి రక్త సరఫరా పెరిగి, వేడి భావన కలుగుతుంది. ఇది చలి నుంచి కాపాడుకోవటానికి శరీరం చేసే ప్రయత్నానికి విరుద్ధం. సాధారణంగా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఒంట్లోంచి వేడి బయటకు



వెళ్లకుండా మన శరీరం రక్తనాళాలు సంకోచించేలా చేసుకుంటుంది. మద్యం తాగితే ఈ రక్షణ ప్రక్రియ దెబ్బతింటుంది. చర్మానికి రక్త సరఫరా పెరుగుతుంది. బయటి చలి ప్రభావానికి ఇది త్వరగా చల్లారుతుంది కూడా. మరోవైపు రక్త ప్రసరణ మూలంగా పుట్టిన వేడిని చల్లార్చుకోవటానికి చెమట్లు పడుతుంటాయి. ఫలితంగా ఒంట్లోని అవయవాల ఉష్ణోగ్రత (కోర్ టెంపరేచర్) తగ్గుతుంది. కొన్నిసార్లు మనకు తెలియకుండానే చాలా వేగంగా శరీర ఉష్ణోగ్రత పడిపోతుంది. శరీర ఉష్ణోగ్రత అతిగా పడిపోతే తలతిప్పు, సరిగా మాట్లాడలేకపోవటం, ఏకాగ్రత కొరవడటం వంటి దుష్ప్రభావాలెన్నో ముంచుకొస్తాయి. ఇక అతిగా మద్యం తాగటం వల్ల అధిక బరువు, గుండెజబ్బులు, కాలేయ జబ్బులు, క్యాన్సర్ల వంటి సమస్యల ముప్పులూ పెరుగుతాయి. కాబట్టి చలి నుంచి కాపాడుకోవటానికి మద్యం తాగటం కన్నా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండటం, ఉన్ని దుస్తులు ధరించటం, తలకు చెవులకు మఫ్లర్ కట్టుకోవటం, విటమిన్ సితో కూడిన పుల్లటి పండ్లు తినటం, చర్మానికి తరచూ మాయిశ్చరైజర్లు రాసుకోవటం మంచిది.

# గుండె ఆరోగ్యానికి చిన్న మార్పులైనా చాలు!



గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవటం, గుండెజబ్బుల బారినపడకుండా చూసుకోవటం ఎంత ముఖ్యమో కొవిడ్-19 మహమ్మారి మరోసారి గుర్తుచేసింది. గుండెజబ్బులతో బాధపడేవారికి కరోనాజబ్బు తీవ్ర చిక్కులు తెచ్చిపెట్టటం చూస్తున్నదే. కరోనాతో మరణించినవారిలో గుండెజబ్బులు గలవారి సంఖ్యా ఎక్కువగా ఉండటం తెలిసిందే. మనకు కొవిడ్-19 కారక సార్స్-కోవీ-2 కొత్తదే కావొచ్చు. ఇది విసిరిన సవాళ్లు కొత్తవి కావొచ్చు. కానీ గుండెజబ్బుల మీద దశాబ్దాలుగా అధ్యయనాలు సాగుతూనే ఉన్నాయి. జీవనశైలి పరమైన అలవాట్లు గుండె మీద ఎంతగానో ప్రభావం చూపుతాయన్నది ఇవన్నీ స్పష్టంగానే పేర్కొంటున్నాయి. పొగ మానెయ్యటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, చురుకుగా ఉండటం, బరువు తగ్గటం, రక్తపోటు అదుపులో ఉంచుకోవటం, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవటం, రక్తంలో గ్లూకోజును తగ్గించుకోవటం.. ఈ ఏడు సూత్రాలు గుండెకు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చాలాకాలంగా చెబుతూనే ఉన్నారు. ఇవి ఒక్క గుండె ఆరోగ్యానికే కాదు, కొవిడ్-19, ఫ్లూ వంటి ఇన్‌ఫెక్షన్ల ముప్పులు తగ్గటానికీ దోహదం చేస్తాయి.

మరీ ఏడు సూత్రాలంటే ఎలా? అన్నీ పాటించటం ఎక్కడ కుదురుతుంది? అనుకునేవారు కొన్ని ఆచరించినా చాలు. ఆ మాటకొస్తే అందరికీ బరువు తగ్గాల్సిన, గ్లూకోజు అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉండకపోవచ్చు. చాలామందికి పొగ తాగే అలవాటూ లేకపోవచ్చు. నిజానికి ఇక్కడ సూత్రాల సంఖ్య ప్రధానం కాదు. ఎంతవరకు ఆచరిస్తున్నామన్నదే ముఖ్యం. మనలో చాలామంది కూరగాయలు, పొట్టుతీయని ధాన్యాలు, చిక్కుళ్లు, పండ్ల వంటివి అంతగా తిననే తినరు. వ్యాయామాలూ సరిగా చేయరు. వారానికి కనీసం 150 నిమిషాల సేపు వేగంగా నడవటం వంటి ఒక మాదిరి తీవ్రమైన వ్యాయామం చేయాలన్నది నిపుణుల సిఫారసు. అలాగే వారానికి కనీసం 2 సార్లు బరువులు ఎత్తటం వంటి కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలూ చేయాలి. ఈ ఆహార, వ్యాయామ నియమాలు రెండింటిని పాటిస్తేనే బరువూ అదుపులో ఉంటుందనుకోండి. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్, గ్లూకోజు సైతం నియంత్రణలో ఉంటాయి. అందువల్ల కొన్ని చిన్న మార్పులతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం మీద దృష్టి పెట్టినా పెద్ద ఫలితమే కనిపిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

ఆహారంలో మార్పు: కొవ్వు పదార్థాలు తగ్గించుకోవటం ముఖ్యం. మాంసాహారులైతే అప్పుడప్పుడు మాంసానికి బదులు చిక్కుళ్లు తినొచ్చు. వీటితో కొవ్వులేకుండానే మంచి ప్రొటీన్ లభిస్తుంది. వేపుళ్లు కాస్త తగ్గించినా మేలే. వనస్పతికి దూరంగా ఉంటే ఇంకా మంచిది. అలాగే బాగా పాలిష్ పట్టిన బియ్యం కన్నా ఒక పట్టు బియ్యం, దంపుడు బియ్యం రుచి చూడొచ్చు. ఇంతకుముందు ఎరగని కొత్త కూరగాయలనూ ఒకసారి లాగించొచ్చు. ఇవేవీ కష్టమైన పనులేమీ కాదు.

గుండె వేగాన్ని పెంచే వ్యాయామాలు: వీటిని 10 నిమిషాలు చేసినా సరే. ఇందుకోసం ఇంటి చుట్టుపక్కల్లోనే కాస్త వేగంగా నడవొచ్చు. వీలుంటే ట్రెడ్‌మిల్ మీద నడవచ్చు. ఎలాంటి వ్యాయామ పరికరాలు లేవని బాధపడాల్సిన పనిలేదు. ఉన్నచోటే ఎగరటం, గుంజీలు తీసినట్టు పిరుదులను మోకాళ్ల ఎత్తు వరకు వచ్చేలా నడుమును కిందికి తేవటం, కాళ్లు లేపటం, చేతులు తిప్పటం వంటివి చేసినా చాలు.

ఆరోగ్య సంఖ్యలపై అవగాహన: గుండె ఆరోగ్యం తీరుతెన్నులను శరీరమే పట్టిస్తుంది. వీటిని గుర్తించే నేర్పే కావాలి. ఇందుకోసం కొన్ని సంఖ్యల గురించి తెలుసుకొని ఉండటం మంచిది. ఒకసారి శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) ఎంతుందో చూసుకోండి. ఇది 18.5 నుంచి 25 మధ్యలో ఉండాలి. పెరిగితే జాగ్రత్త పడాల్సిందే. రక్తపోటు 120/80 కన్నా తక్కువ ఉండాలి. రక్తంలో మొత్తం కొలెస్ట్రాల్ సంఖ్య 200 ఎంజీ/డీఎల్ కన్నా మించకూడదు. ఇక పరగడుపున రక్తంలో గ్లూకోజు 100 ఎంజీ/డీఎల్ కన్నా తక్కువగా ఉండాలి. అయితే ఇవి అందరిలో ఒకేలా ఉండాలనేమీ లేదు. వయసు, ఇతరత్రా జబ్బులు, వంశపారంపర్యంగా వచ్చే స్వభావాల వంటివన్నీ వీటిపై ప్రభావం చూపొచ్చు. ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి ఆయా సంఖ్యలు ఎంత మోతాదులో ఉండాలో తెలుసుకొని, నడచుకోవాలి.

# పచ్చబొట్లతో జాగ్రత్త!



పచ్చబొట్టు మనకు కొత్త కాదు. ఒకప్పుడు ముచ్చట కొద్దీ పొడిపించుకునేవారు. ఇప్పుడిదో సౌందర్య సాధనంగానూ మారిపోయింది. ఒకనాటి ఆలివ్ గ్రీన్‌లోనే కాదు, రకరకాల రంగుల్లోనూ పచ్చబొట్లు దర్శనమిస్తున్నాయి. వీటితో అందం ఇనుమడించటం మాట అటుంచితే కొన్ని ముప్పులు లేకపోలేదు. జాగ్రత్తలు తీసుకోకపోతే జబ్బుల బారినపడే ప్రమాదముంది.

కళాకారులు చేత్తో పట్టుకునే పరికరంతో చర్మం లోపలి పొరల్లోకి రంగు ద్రవ్యాలను జొప్పిస్తారు. మత్తుమందు ఇవ్వకపోవటం వల్ల కొంత నొప్పి పుడుతుంది. కొన్నిసార్లు రక్తస్రావం కావొచ్చు. సూదులను సరిగా శుభ్రం చేయకపోతే ఇన్‌ఫెక్షన్లు తలెత్తొచ్చు. హెపటైటిస్ బి, సి వంటి తీవ్ర ఇన్‌ఫెక్షన్లూ సోకొచ్చు.

కొన్ని వర్ణద్రవ్యాల్లో లోహాలుంటాయి. మున్ముందు ఎప్పుడైనా ఎంఆర్ఐ తీస్తే వీటి మూలంగా మంటతో కూడిన నొప్పి రావొచ్చు. వాపు తలెత్తొచ్చు. ఎంఆర్ఐ ఫలితాలూ తప్పుగా రావొచ్చు.

రంగులతో.. ముఖ్యంగా ఎరుపు, ఆకుపచ్చ, పసుపు, నీలి రంగులతో కొందరికి అలర్జీ మొదలవ్వచ్చు. ఇది దురదకు దారితీస్తుంది. కొన్నిసార్లు ఏళ్ల తర్వాత కూడా దురద రావొచ్చు.

చెమట గ్రంథులు ఉండే పొరల్లో రంగులను జొప్పించటం వల్ల చెమట గ్రంథుల పనితీరు అస్తవ్యస్తం కావొచ్చు. చెమట ఉత్పత్తి 50% వరకు తగ్గిపోవచ్చు. పెద్ద పెద్ద పచ్చబొట్లు పొడిపించుకున్నవారిలో ఇలాంటిది ఎక్కువ. వేడి, తేమతో కూడిన చోట్ల పనిచేసేవారికి, క్రీడాకారులకు ఇది చిక్కులు తెచ్చిపెట్టొచ్చు.

ఇన్‌ఫెక్షన్ మూలంగా చర్మకణాలు దెబ్బతిని, కణజాలం గట్టి పడొచ్చు. కొందరికి చిన్న చిన్న గడ్డల్లాంటివి ఏర్పడొచ్చు. దీంతో చర్మం సాగే గుణం తగ్గిపోతుంది. కదలికలు కష్టమవుతాయి. ఇలాంటి సమస్యలకు దీర్ఘకాలం చికిత్స అవసరమవుతుంది.

### ఇవి చూసుకోవాలి..

- పచ్చబొట్టు వేసేవారు విధిగా చేతులకు గ్లవుజులు ధరించేలా, స్టెరిలైజ్ చేసిన పరికరాలనే వాడేలా చూసుకోవాలి.
- టేబుళ్లు, చర్మాన్ని స్టెరిలైజింగ్ ద్రావణాలతో శుభ్రం చేసిన తర్వాతే పచ్చబొట్టు పొడిపించుకోవాలి.
- పచ్చబొట్టు వేయించుకున్నాక చర్మాన్ని పొడిగా ఉంచుకోవాలి. దుమ్ముధూళి, ఎండ పడనీయొద్దు. చర్మానికి అంటుకుపోయే దుస్తులు వేసుకోవద్దు. బొట్టు వేసిన భాగం నయం కావటానికి రెండు వారాలు పట్టొచ్చు.

# ప్రతి ఒక్కరికి సొంతిల్లు సమకూర్చడమే సీఎం జగన్ లక్ష్యం

## - 42 వార్డులో లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన కె కె రాజు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిది 42 వార్డు లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమం సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో చేపట్టారు. 42 వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు గ ముఖ్య అతిధి గా పాల్గొని ఆయన చేతుల మీదుగా పలువురికి ఇళ్ల పట్టాల పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి అక్క చెల్లెమ్మలకి సొంత ఇంటి కల సాకారం చేయడమే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. 42వార్డు కు సంబందించి 790 మంది లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్, బులుసు జగదీశ్, బి. ప్రసాద్, పద్మావతి, గోపి, చిన్న, దుర్గ ప్రసాద్,ఖాన్ బ్రదర్స్, వెంకటేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విమానాశ్రయ పర్యావరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తన ఛాంబర్‌లో నిర్వహించిన విమానాశ్రయ పర్యావరణ నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమానాశ్రయం, ఐఎన్ఎస్ డేగ, పోర్టు, జివిఎంసి, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అయినందున మేఘాద్రి రిజర్వాయర్ నుండి నీరు విడుదల కారణంగా విమానాశ్రయం లోకి నీరు చేరకుండా తక్షణమే ఉమ్మడి ప్రణాళిక చేసి చర్యలు ప్రారంభించాలని అన్నారు. భారీ వర్షాలకు మేఘాద్రిగెడ్డ, కొండగెడ్డల నీరు విమానాశ్రయంలోనికి రాకుండా తగిన నిర్మాణాలు, పూడిక తీత పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి ప్రాంతంలో కోళ్ళు,మేకలు మాంసపు వ్యర్థాలు మేఘాద్రీ గెడ్డ కాలువలో అక్రమంగా వేస్తున్నారని, ఇవి పక్షు లు, కుక్కలు, పందులకు ఆహారంగా మారి వాటికి ఆవాసాలుగా మారుతు న్నాయని పేర్కొన్నారు. దీనివలన వాటి సంతతి పెరిగి విమానాశ్రయం లోకి వచ్చి విమాన రాక, పోకలకు తరచుగా ఆటంకం కలిగిస్తున్నాయని అన్నారు. విమానాశ్రయం చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని, మాంస దుకాణాలు తొలగించాలని, పారిశుధ్యపనులు చేపట్టాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు . క్లాప్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తరలించాలని అధికారులను

ఆదేశించారు.విమానాశ్రయం లోనికి పందులు, కుక్కలు చొరబడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో విమానాశ్రయ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, పోర్ట్ ట్రస్ట్ ఎజిఎం, రాజ్ పాదర్ ,ఐఎన్ఎస్ డేగ అధికారి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, ఇరిగేషన్ మొదలగు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# మోదీజీ.. మళ్లీ చెబుతున్నాం.. 'అగ్నిపథ్' వెనక్కి తీసుకోండి : రాహుల్



దిల్లీ: అగ్నిపథ్ పథకం తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సైన్యాన్ని బలహీన పరుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. గతంలో సాగు చట్టాలను ఉపసంహరించు కున్నట్టుగానే 'అగ్నిపథ్'ను కూడా ప్రధాని నరేంద్ర మోదీ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భాజపా ప్రతీకార రాజకీయాలు, అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సత్యాగ్రహలో రాహుల్ మాట్లాడారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) విచారణ జరుగుతున్న సమయంలో తనకు మద్దతుగా నిలిచిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈడీ తనను ప్రశ్నిస్తున్న సమయంలో తాను ఒంటరిగా లేనని.. ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేతలూ తన వెంటే ఉన్నారన్నారు. దేశంలో అతి పెద్ద సమస్య ఉద్యోగాలేనన్న రాహుల్.. కేంద్ర ప్రభుత్వం చిన్న, మధ్య తరహా వ్యాపారాలను దెబ్బ తీయడం ద్వారా దేశం వెన్నెముకను విరగ్గొడుతోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మన దేశాన్ని ఇద్దరు ముగ్గురు పారిశ్రామికవేత్తలకు అప్పగించారని, చివరకు సైన్యంలో ఉద్యోగాలను కూడా మూసివేశారని మండిపడ్డారు. ఎప్పుడూ వన్ ర్యాంక్ - వన్ పెన్షన్ గురించి మాట్లాడే కేంద్రం పెద్దలు ఇప్పుడు 'నో ర్యాంక్ - నో పెన్షన్' అనే స్థాయికి చేరుకున్నారని ఆక్షేపించారు. చైనా సైన్యం మన భూ భాగంలోకి వచ్చి తిష్ఠ వేస్తే.. సైన్యాన్ని బలోపేతం చేసుకోవాల్సింది పోయి బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. కేంద్రం అవలంబిస్తున్న వైఖరి దేశానికి నష్టం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సత్యాగ్రహలో దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన నగర మేయర్

## విధులు నిర్వహణలో అలసత్వం పై ఆగ్రహం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2వ జోన్ పరిధిలోని ఆరిలోవలో వివేకానంద నగర్ లోని 16, 17వ నెంబర్ల సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి. ఈ సందర్భంగా కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను తనిఖీ చేశారు. 16వ తేదీ నుండి ఇప్పటివరకు హాజరు పట్టీలో సంతకాలు ఎవరివి లేవని కార్యదర్శులపై అసహనం వ్యక్తం చేశారు. వార్డు పరిపాలనా కార్యదర్శి ఎటువంటి సెలవు, అనుమతి గాని లేకుండా విధులకు రానందున ఆయన పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ బి. రాముని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా ప్రతి సచివాలయ కార్య దర్శి వారు నిర్వహిస్తున్న విధు లు పై ఆరా తీశారు. హెల్త్ కార్యదర్శిని ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారా..., మీ పరిధిలో జ్వర పీడితులు ఎంతమంది ఉన్నారని అడిగారు. మహిళా పోలీసులను మీ పరిధిలో ఎన్ని దిశా యాప్ లు డౌన్లోడ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కార్యదర్శులను హెచ్చరిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆనాడు పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని దేశంలో ఎక్కడా లేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంక్షేమ పథకం పేదవారికి అందాలను ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, దానిని మనం నిర్వీర్యం చేయరాదని తెలిపారు.

నిరుద్యోగులైన మీ అందరికీ ఉద్యోగం కల్పించి ప్రజలకు సేవచేసే బాధ్యత ఇచ్చారని, పేదవారు ఎంతో ఆశతో మన వద్దకు వస్తారని వారు తీసుకు వచ్చిన ప్రతి అర్జీని సకాలంలో పూర్తి చేసి వారికి అందించాలని అప్పుడే ప్రజలకు మనపైన, సచివాలయ వ్యవస్థ పైన మంచి నమ్మకం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతుందని ఎవరైనా అర్హులు ఉంటే వారిని అర్హులుగా చేర్చి వారికి ఇల్లు మంజూరు చేయుటకు కృషి చేయాలని తెలిపారు. వార్డు పరిధిలో ప్లాస్టిక్ నిర్మూలన అమలయ్యే తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి దుకాణం వద్ద ప్లాస్టిక్ నిషేధం స్టిక్కర్లు అతికించాలని, ప్లాస్టిక్ వాడకుండా నిరోధించాలని అందుకు ప్రతి రోజు విధిగా తనిఖీలు నిర్వహించాలని శానిటరీ కార్యదర్శిని ఆదేశించారు.

# నా రాజీనామా లేఖ సిద్ధంగా ఉంది



ముంబయి: మహారాష్ట్రలో తీవ్ర రాజకీయ సంక్షోభం కొనసాగుతున్న వేళ శివసేన అధినేత, ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే తొలిసారి స్పందించారు. శివసేన ఎప్పుడూ హిందుత్వను వదిలిపెట్టలేదన్నారు. ఫేస్‌బుక్ లైవ్ ద్వారా ఆయన రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "హిందుత్వ మా ఊపిరి. హిందుత్వ మా గుర్తింపు. మా భావజాలం. హిందుత్వం కోసం ఎవరేం చేశారో మాట్లాడే సమయం ఇది కాదు. బాలాసాహెబ్ హిందుత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకే నేను ప్రయత్నిస్తున్నాను. శివసేన ఎప్పుడూ హిందుత్వను వదిలిపెట్టలేదు" అని స్పష్టం చేశారు. సీఎంగా తన బాధ్యతలను నిర్వర్తించానని.. కరోనా సమయంలో తమ కృషికి మంచి గుర్తింపు లభించిందని చెప్పారు. మంత్రి ఏక్‌నాథ్ శిందేతో వెళ్లిన ఎమ్మెల్యేల నుంచి తనకు ఫోన్ కాల్స్ వస్తున్నాయని.. తమను బలవంతంగా లాక్కెళ్లారని వారంతా వాపోతున్నారని ఉద్ధవ్ చెప్పారు. సీఎంగా రాజీనామా చేసేందుకు తాను సిద్ధమేనని.. రాజీనామా లేఖ కూడా తన వద్ద సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు.

**బాల్‌ఠాక్రే కుమారుడిని.. పదవికోసం వెంపర్లాడను**

"నన్ను అసమర్థుడని ఒక్క ఎమ్మెల్యే అన్నా.. రాజీనామా చేస్తా. రాజీనామా లేఖ సిద్ధంగా ఉంచుకున్నా. బాల్‌ఠాక్రే కుమారుడిని.. పదవి కోసం వెంపర్లాడను. నా తర్వాత కూడా శివసేన నేత సీఎం అయితే సంతోషిస్తా. అనుకోకుండా నాకు సీఎం పదవి దక్కింది. సీఎం పదవి తీసుకోవాలని గతంలో శరద్ పవార్ నన్ను కోరారు.

# 28న ప్యారిస్‌కు సీఎం జగన్



అమరావతి (విజయభాను న్యూస్) : నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 28న ఫ్రాన్స్‌కు వెళు న్నారు.

తన పెద్ద కుమార్తె హర్ష.. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్‌సీడ్ బిజినెస్ స్కూల్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్(ఎంబీఏ) పూర్తి చేసుకోవడంతో.. గ్రాడ్యుయేషన్ డే వేడుకలో పాల్గొనడానికి వెళ్తున్నారు. ఈ విషయాన్ని సీఎంవో తెలియజేసింది. 28న రాత్రి బయలుదేరనున్న సీఎం జగన్.. 29న ప్యారిస్‌కు చేరుకుంటారు. కుమార్తె గ్రాడ్యుయేషన్ డే వేడుకలో పాల్గొన్న తర్వాత.. జులై 2న తిరుగు ప్రయాణం అవుతారు.

# సికింద్రాబాద్ విధ్వంసంలో అతడిదే కీలక పాత్ర... మరో 10మంది అరెస్టు

హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌పై దాడి ఘటనలో ప్రమేయం ఉన్న 10మందిని పోలీసులు అరెస్టు చేశారు. రైల్వే పోలీసులు వారిని విచారించిన అనంతరం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం బోయగూడలోని రైల్వే కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో నిందితులను చంచల్‌గూడ జైలుకి తరలించారు. అరెస్టయిన 10మందిలో ఐదుగురు వాట్సప్ గ్రూప్ అడ్మిన్‌లు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఏ2గా ఉన్న ఆదిలాబాద్‌కు చెందిన పృథ్వీరాజ్ విధ్వంసం ఘటనలో కీలక భూమిక పోషించినట్టు దర్యాప్తులో తేలింది. మొదట అరెస్టు చేసిన 45 మందిలో ఏ1గా మధుసూదన్‌ను పోలీసులు గుర్తించారు. అతను కూడా పృథ్వీరాజ్‌తో కలిసి విధ్వంసానికి పాల్పడినట్టు దర్యాప్తులో గుర్తించారు. వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి అందులో వందల మందిని సభ్యులుగా చేర్చి 17వ తేదీ ఉదయం 8గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు రావాలని ప్రచారం చేశారు. శాంతియుతంగా నిరసనలు చేస్తే ఎలాంటి ఫలితం ఉండదని, రైల్వే బోగీలకు నిప్పు పెట్టి విధ్వంసం సృష్టిస్తేనే కేంద్రం దృష్టికి వెళ్తుందని వాట్సప్ గ్రూపుల్లో సందేశాలు పంపించారు. సామాజిక మాధ్యమాల్లో సందేశాలు, వాట్సప్ గ్రూపుల్లో పోస్టులను క్షుణ్నంగా పరిశీలించిన తర్వాత పోలీసులు ఒక్కొక్కరిని అరెస్టు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ కేసులో 55 మందిని అరెస్టు చేశారు. సాయి డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆవుల సుబ్బారావుతో పాటు, కరీంనగర్‌కు చెందిన మరో ఇనిస్టిట్యూట్‌లో అధ్యాపకుడు రాజశేఖర్‌ను హైదరాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో విచారిస్తున్నారు. విధ్వంసం కేసు రిమాండ్ రిపోర్టులో పోలీసుల కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. "17వ తేదీన జరిగిన విధ్వంసానికి ఆవుల సుబ్బారావు మద్దతిస్తున్నట్టు విద్యార్థుల మధ్య చర్చ జరిగింది. సాయి డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆవుల సుబ్బారావు, మేనేజర్ శివ ఆందోళనకారులకు సహకరించారు. వీరిద్దరూ ఆందోళన కారులకు విధ్వంసకర వస్తువులు అందించారు" అని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com